60th Year of Publication షష్ట్యబ్ది సంవత్సరం

జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 60 సంచిక: 9
3-3-1989
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూ 1.50

తెలుగుదేశంలో మరొక సంక్షోభం!

పార్టీలోవుండే పోరాటానికి మాజీమంత్రుల నిర్ణయం?

తెలుగుదేశంపార్టీ మరొక పెద్దరాజకీయ సంక్షోభం దిశగా పయనిస్తూంది. నియంతృత్వపు పిడికిలితో తనపార్టీని, తనపార్టీ వారిని కదలకుండా బిగించి పట్టుకొనడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేసే కొద్దీ, పార్టీలో లోలోపల ఉడుకులు, గుసగుసలు కదలికలు అధికమైపోతున్నాయి.

గతనెలలో జరిగిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ పార్టీపై తనకున్న పట్టును ప్రపంచానికి వెల్లడిచేసిందన్న సంతృప్తితో వున్న సమయంలో, చాపక్రింద నీరులాగా

అయితే ఇప్పుడు పరిస్థితి వేరుగావుంది. 31 మంది మంత్రులను అత్యంత నీచమైన పరిస్థితులలో, అవమానకరమైన రీతిలో పదవీభ్రష్టులను చేసిన తీరు చూసిన తర్వాత అందరిలోనూ ఒక విధమైన భయం ఏర్పడింది. మంత్రులనే ఈ గతి పట్టించినవారు, రేపు టిక్కెట్ల పంపకంలో ఇంకెంత కఠినంగా వ్యవహరిస్తారోనని ఎమ్మెల్యేలు హడలిపోతున్నారు. దానికి తగినట్లే రానున్న ఎన్నికలలో అభిమాన సంఘాల సభ్యులకే పదవులన్న వదంతులు

హైదరాబాదు వృత్తాంతం

వ్యాపిస్తున్న అసమ్మతివాదం ఎన్. టి. రామారావుకు చికాకుకల్గిస్తున్నది. నిజానికి అసమ్మతులు, తిరుగుబాట్లు, సంక్షోభాలు ఎన్. టి. రామారావుకు కొత్తేమీకాదు. నాదెండ్ల, నల్లపరెడ్డి, ముద్రగడల వంటి వారు నిష్క్రమించినప్పుడల్లా తెలుగుదేశం పార్టీలో సంక్షోభాలు తలెత్తినాయి. దాటిన్నింటినీ ఎన్టీఆర్ సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఇందులో ఆయన రాజనీతి కన్న, చతురతకంటే ఎన్టీఆర్‌ను వదలుకుంటే తమకు భవిష్యత్తు వుండదన్న భయమే తెలుగుదేశంవారులను కట్టిపడేసిందన్నమాట వాస్తవం.

విస్తృతంగా వ్యాప్తిలోకి వస్తున్నాయి. ఈ పరిస్థితిలో, ఏదోఒక రూపంగా ఎన్టీఆర్‌పై వత్తిడి తేవడమో, లేకుంటే వేరేదారి వెతుక్కోవడమో జరగకుంటే తమకు భవిష్యత్తు వుండదన్న భయాందోళన ఎమ్మెల్యేలలో వ్యక్తమౌతున్నది.

అయితే పిల్లి మెడలో గంట కట్టేవాడెవడన్నదే ప్రశ్న. మంత్రిత్వాల నుంచి ఉద్వాసనకు నిరసనగా పార్టీ పదవులను త్యజీకరించిన కె. ఇ. కృష్ణమూర్తి, కుందూరు జానారెడ్డి, వసంతనాగేశ్వరరావుల వైపు అందరు ఎమ్మెల్యేలూ ఆశగాఎదురు చూస్తున్నారు. వసంత నాగేశ్వరరావు పార్టీ పదవిని తిరస్కరించినా, పార్టీ పెద్దలను ధిక్కరించే పరిస్థితిలోలేరు. తనకు రాజకీయాలేవద్దన్న వైరాగ్యంలో పడిపోయాడాయన. కుందూరు జానా రెడ్డి కూడా ఇప్పటికిప్పుడు తీవ్రమైన నిర్ణయాలేవి తీసుకునేధోరణిలోలేరు. తెలంగాణాలో ఆయనకు వ్యక్తిగతమైన పలుకుబడి, అనుచర వర్గం వున్నప్పటికీ, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అనుభవమే తనకూ ఎదురౌతుందని భయపడుతున్నాడు.

ఇక మిగిలింది కె. ఇ. కృష్ణమూర్తి ఒక్కడే. తనకు జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న పట్టుదల ఆయనలో స్పష్టంగా కన్పిస్తున్నది. ప్రతిష్ఠ కోసం ప్రాణాలనుసైతం ఒడ్డి పోరాడే రాయలసీమ రాజకీయతత్వం ఆయనలో మూర్తీభవించి వుంది. అందువల్లే చంద్రబాబు నాయుడు వంటి ద్వితీయ శ్రేణి నాయకులు ఆయన్ను కాళ్ళు, గడ్డాలుపట్టుకుని బ్రతిమలాడుతున్నారు.

కృష్ణమూర్తి కర్నూలు వెళ్ళివచ్చారు. ఆయన అనుచరవర్గంకూడా తిరుగుబాటు తత్వంతోనే వున్నది. ఇంకొక ప్రక్క ప్రత్యర్థుల శత్రువైన విజయభాస్కరరెడ్డితో సంధి సంప్రతింపులు జరుగుతున్నాయి. 2 తేది ఉదయం కర్నూలు నుంచి తిరిగి రాగానే అనారోగ్యంతోవున్న స్పీకర్ శ్రీ నారాయణరావును ఆయనపరామర్శించారు. ఈ వార్త తెలియగానే చంద్రబాబు ఆగమేఘాలమీద స్పీకర్ ఇంటికి వచ్చారు.

స్పీకర్ సైతం అలుకలో వున్నారు.


> స్పీకర్ ఆగ్రహం, కె.ఇ. కృష్ణమూర్తి ప్రతీకార వాంఛ, జానారెడ్డి అలుక, అసమ్మతీయులకు ఊపిరిపోశాయి! ఎమ్మెల్యేలసమీకరణకు సన్నాహాలు!

తనపై గూఢచారి నిఘా పెట్టివున్నదన్న అనుమానంతో ఆయన తన గన్‌మెన్లను సైతం వెనక్కు పంపివేశాడు. ఈ విషయంలో ఆయన చాలా మనస్తాపానికి గురైనట్లు కన్పడుతూంది. పాత్రికేయుల సమావేశంలోకూడా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

అయితే ఒకదానివెంట ఒకటిగా ఇన్ని పరిణామాలు సంభవిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి మాత్రం నిమ్మళంగా వున్నారు. నాచారం స్టుడియోలో విశ్వామిత్ర సెట్టింగుల ఏర్పాటులోనే ఆయనకు సమయం చాలడంలేదు. కె ఇ కృష్ణమూర్తి వద్దెరా

— తరువ 7 వ పేజీలో

Solidaire



CAT 1000
సరసమైన ధరలకు లభించును
ఆథరైజ్డ్ డీలర్ :

SEARS
ELCOT
TELEVISIONS



కైవల్య ఎలక్ట్రానిక్స్
శ్రీనివాసహాలు ప్రక్కన-నెల్లూరు.

RAMYA Advts.

శ్రీ వై.వి. చలపతిరావు ఆధ్వర్యంలో
(రిటైర్డ్ ప్రిన్సిపాల్)

RAO'S ACADEMICS
Vengalarao Nagar, Kavali, Nellore (Dt.)

★

బ్యాంక్ CLERKS మరియు
Group II A & B
పరీక్షలకు కోచింగ్
రెండవ బ్యాచ్ త్వరలో ప్రారంభం

★

EAMCET కోచింగ్
ఏప్రెల్ 2 న ప్రారంభం

పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్
ఏప్రెల్ 3 న ప్రారంభం
హాస్టల్ వసతి కలదు

పార్టీగా కాంగ్రెసు పలుకుబడి తగ్గినా ప్రధానిగా రాజీవ్‌గాంధీకి ఎదురులేదు!



'ఇండియా టుడే' ఆంగ్లపత్రిక జరిపిన 'ఒపీనియన్ పోల్' వాస్తవమైనకుంటే, 1969 నాటి కాంగ్రెస్ చరిత్ర 1989 లో పునరావృతమయ్యే సూచనలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. 1969 లో భారతదేశ రాజకీయరంగం ఒక పెద్దసంక్షోభాన్ని ఎదుర్కొన్నది. కాంగ్రెస్‌పార్టీ అగ్రనాయకులందరూ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వాన్ని సవాల్ చేశారు. ఆ నాటి పార్లమెంటు ఎన్నికలలో ఆమెకు లభించిన మెజారిటీ కేవలం 12 సీట్లు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా, పంజాబ్, హర్యానాలలో ప్రాంతీయపార్టీలు అధికారంలోకివచ్చాయి. చరణ్‌సింగ్ వంటి దారివ్వా కల్గిన నాయకులు రాష్ట్రాలలో ఆవిర్భవించారు. కామరాజ నాడార్, మొరార్జీదేశాయ్, నిజలింగప్ప వంటి హేమాహేమీలు పార్టీనుంచి నిష్క్రమించారు. 1972 మధ్యంతర ఎన్నికలవరకు ఇందిరా గాంధీ దేశ రాజకీయాలలో ఒంటరిపోరాటం జరిపి, తిరుగులేనిదిగా, కోట్లాది పేదప్రజానీకానికి అమ్మగా పేరుపొందింది.

ఇప్పుడు ప్రధాని రాజీవ్‌గాంధీ కూడా ఇంచుమించు అటువంటి రాజకీయ పరిణామాన్నే ఎదుర్కొనే ప్రమాదం కన్పిస్తున్నది.

'ఇండియాటుడే' ప్రతి ఆరునెలలకొకసారి దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులపై ఒక అంచనా పోలింగు నిర్వహిస్తున్నది. ఫిబ్రవరి, ఆగస్టు నెలలలో ఈ పోల్స్ జరుగుతాయి. ఈసారి దేశవ్యాప్తంగా 80 నియోజకవర్గాలలో 300 ప్రదేశాలను ఎంపిక చేసుకుని 10 వేల 920 మంది వివిధ వర్గాలకు చెందిన ఓటర్ల నుండి అభిప్రాయాలు సేకరించారు.

ఫలితాలు విస్మయంగొల్పేవిగా వున్నాయి. పోలింగులో ఏటికేటికి కాంగ్రెస్‌పార్టీ పలుకుబడి కోల్పోతున్నదేమోనన్పిస్తుంది; ఆ పార్టీకి 274 సీట్లకు మించి రాకపోవచ్చునని వారి అభిప్రాయం. 1987 ఆగస్టులో మొదటి పోలింగులో 323 సీట్లు వస్తాయని అంచనా కట్టే. 1988 ఆగస్టుకు అది 297 అయింది; ఇప్పుడు మరొక 23 సీట్లు తగ్గాయి.

విచిత్రమైన విషయమేమిటంటే కాంగ్రెస్ పార్టీ పలుకుబడి తగ్గకొద్దీ, రాజీవ్ గాంధీ ప్రతిష్ఠ పెరుగుతున్నది. ప్రధానిగా ఆయన పనితీరుపట్ల 48 శాతం మంది ఎంతో సంతృప్తి ప్రకటించారు; 34 శాతం మంది ఫర్వాలేదన్నారు; 20 శాతం మంది మాత్రం పెదవి విరిచారు. జ్యోతిబసు, వి.పి.సింగ్, రామకృష్ణహెగ్డే వంటి నాయకుల ప్రక్కన రాజీవ్‌గాంధీని పెట్టి, ప్రధానిగా ఎవరుమేలనిఅడిగితే అందరూ ముక్తకంఠంతో రాజీవ్‌గాంధీయే వుండాలని చెప్పారు ఓటర్లు. వి.పి.సింగ్ కంటే రాజీవ్ మేలని 68 శాతం మంది తేల్చి చెప్పే. రాజీవ్ ముందు హెగ్డే ఎట్లా పనికి వస్తాడని 71 శాతం మంది ప్రశ్నించారు. జ్యోతిబసుకూ అదేపరిస్థితి! 1988 ఆగస్టు పోల్‌తో వి.పి.సింగ్‌ను వరించినవారి సంఖ్య 37 అయితే, ఇప్పుడది 28 కి దిగజారింది. ఇంకా విశేషమైన విషయం. ఎప్పుడూ ప్రతిపక్షాలకే ఓటువేసే వారిలో కూడా వి.పి.సింగ్, హెగ్డే, బసుల కంటే గాంధీయే వుండాలని స్పష్టంగా తేల్చి చెప్పారు.

'ఇండియాటుడే' ప్రజాభిప్రాయ సేకరణ ఫలితాలు అందరికీ ఆందోళనకరమే!

- కాంగ్రెస్‌కు 270సీట్లు
- ఏ ప్రతిపక్షానికీ వంద సీట్లువచ్చేపరిస్థితిలేదు
- బి జె పి, సి పి ఎం కలపకుంటే నేషనల్ ఫ్రంట్ పట్టిదే
- ప్రతిపక్షాలన్నీ కలిస్తే మెజారిటీ రావచ్చు

రాజీవ్‌గాంధీ, వి.పి.సింగ్‌ల మధ్య వ్యక్తిగత విషయాలలో పోలిక పెట్టి ప్రశ్నలవర్షం కురిపిస్తే అన్నివర్గాల ఓటర్లూ రాజీవ్‌గాంధీనే వరించారు. వి.పి.సింగ్ కంటే రాజీవ్‌గాంధీయే నిజాయితీ పరుడు, నీతిపరుడని 58 శాతం మంది అభిప్రాయ పడితే, రాజీవ్ మంచి పరిపాలనాదక్షుడని 64 శాతం మంది తేల్చి చెప్పారు. వి.పి.సింగ్ కంటే రాజీవ్‌గాంధీయే పేదల పక్షపాతి అని 65 శాతం మంది స్పష్టంచేశారు.

- ▲ కాని ప్రతిపక్ష ప్రభుత్వంపై విశ్వాసంలేదు!
- ▲ వి. పి. సింగ్ హెగ్డేలకంటే ప్రధానిగా రాజీవే నయం!
- ▲ 1988లో కంటే రాజీవ్ పట్ల ప్రజాభిమానం ఎంతో పెరిగింది

పార్టీల విషయానికివస్తే ప్రతిపక్షం. బిజెపి, సిపిఐ, సిపిఎం లతో సహా కలిస్తే తప్ప-కాంగ్రెస్‌ను ఓడించడంఅసాధ్యమని ఒపీనియన్ పోల్‌లో స్పష్టమైంది. ప్రతిపక్షంలో చీలికవుంటే కాంగ్రెస్‌కు 274; బిజెపి, సిపిఎం లను చేరి వంట్లే; నేషనల్ ఫ్రంట్‌కు 168 (తె.దే. 35, జనతా 30, జనతాదళ్ 88, అస్సాం గణపరిషత్ 10) సీట్లు గెల్చుకోవచ్చని అంచనా! అంటే కాంగ్రెస్‌పార్టీకి కేవలం 3సీట్ల మెజారిటీ లభిస్తుందన్నమాట.

అదే ప్రతిపక్షం సమైక్యమైతే మాత్రం వారికి 314 సీట్లు, కాంగ్రెస్‌కు 208 సీట్లు వస్తాయని 'ఇండియాటుడే' అంచనా కట్టింది.

ఇక్కడ చెప్పుకోదగిన విశేషమేమిటంటే ప్రతిపక్షం సమైక్యంగా పోటీచేస్తే గెలుస్తుందని చెప్పిన ప్రజలే, దాని ప్రభు

—తరువాత 12 పేజీలో

పినాకిని తీరం

గిరి నిజమైన క్లేనా?

గిరులు, మూఢవిశ్వాసాలు మనుషులలోని వివేకాన్ని, వివేచనాశక్తిని, ఆలోచనాపటిమను హేతుబద్ధమైన తర్కాన్ని నమ్మకేసి, ఆతర్వాత గుడ్డివాళ్లిచేస్తాయి, బానిసను గావించుకుంటాయి. మన గుడులు గోపురాలు, దేవుళ్ళు దేవతలు, స్వాములు సన్యాసులు ఇంకా రోజురోజుకు ఎక్కువ ప్రాభవాన్ని పొందుతున్నారంటే, వైభవాలను అనుభవిస్తున్నారంటే, తమపేర్లను చెలామణి చేసుకుంటున్నారంటే, కాకికి ఎంగిలిచేయికూడా విదిలించని పుణ్యాత్ములనుండి లక్షలకు లక్షలు ముడుపులు పిండుతున్నారంటే, చెంపదేయించి గుంజీళ్ళు తీయిస్తున్నారంటే, ప్రజల రక్తంలో కలిసిపోయిన ఈ అంధవిశ్వాసాలు, హృదయ దౌర్బల్య సూచకమైన గిలులే కారణం!

అనుకున్నపని సానుకూలమైతే గురి ఎక్కువవుతుంది, భక్తి ముదురుతుంది, మొక్కుబడుల మొత్తమూ పెరుగుతుంది. తమ నమ్మకానికి ఏకారణంచేతనైనా విఘాతం కలిగిందా, ఆ దేవుడిలో కూడా సత్తాంపోయినట్లుంది అనుకొని పెదవివిరుపు వచ్చేస్తుంది. తాత్కాలికంగావిముఖులవుతాడు. మళ్ళీ అవకాశంవచ్చి మనసులో మొక్కుకొని, అపని అనుకూలమైతే ఆ వ్యక్తిలో ఆ దేవుడిపట్ల పునఃభక్తి విశ్వాసాలు ద్విగుణీకృతమవుతాయి. తమలో ఏదో దోషం వున్న కారణంగా మొదటిలరిప అనుకున్నపని కాలేదని, అంతేకాని దేవుడికి తమపట్ల ఆదరం లేక కాదని తమలో తాము సమాధానపడతాడు, సంతృప్తి చెందుతాడు. పరమభక్తుడైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారిలో ఏడుకొండలవాని పట్ల విముఖతలు అలకలు పొడసూపిన సందర్భాలున్నాయి. కాంగ్రెస్ చీలికకు ముందు-1969లో-కాంగ్రెస్ బెంగుళూరు సమావేశంలో రాష్ట్రపతిఅభ్యర్థిత్వానికి సంజీవరెడ్డిగారిని నిర్ణయించడం జరిగింది. ఆ వార్తవిన్న సంజీవరెడ్డిగారు వున్నపళంగా వెంకటేశ్వరునికి ధన్యవాదాలు చెప్పడానికి తిరుపతికి బయలుదేరారు. మార్గమధ్యంలో కాబోలు తనపేరు ప్రతిపాదించిన ఇందిరా గాంధీ అంతరాత్మప్రబోధపు సిద్ధాంతంతో గిరిగారిని తనసొంత అభ్యర్థిగా ప్రకటించింది; తాను ఓడారు, గిరి గెలిచారు. సంబరంతో ధ్యాంక్స్ చెప్పదలచుకున్న వెంకటేశ్వరస్వామిమీద ఆయనకు విముఖత కల్గింది, విరక్తికలిగింది. ధన్యవాదాల బదులు నాలుగుచీవాట్లు పెట్టి వెనుదిరిగినట్లు జ్ఞాపకం. ఆ సంజీవరెడ్డిగారే మరలా రాష్ట్రపతి అయినప్పుడు ఆ ఏడుకొండలవాణ్ణే సేవించారు. మరలా జీవితం ఎన్టీ రామారావు పుణ్యాన స్వామి దర్శనానికి పోయిన తనకు అవమానం జరిగిందని కాపవార్తాలు పెట్టవచ్చారు. ఈ విధంగా దేవుళ్ళు దేవతలమీద భక్తివిశ్వాసాలు తమ స్వప్రయోజనాలమీద ఆధారపడి వుంటాయి. అనుకున్నది జరిగితే గురి ఏర్పడుతుంది; జరక్కుంటే గురుత్వం పోతుంది!

అనంవారిలో గతసంవత్సరం హఠాత్తుగా ఒక గిలి ఏర్పడింది. పులిగాడికంటే గిలిగాడు భయంకరమనుగదా వి.సి. సుబ్బారెడ్డిగారు మరణించిన కొన్నిసంవత్సరాలపాటు వాళ్ళు ఆయనవర్ధంతిని ఆడంబరంగా జరిపారు. అప్పుడు వారి లోగిల్లో అధికారం తిష్ఠవేసివుట్టిందికాబట్టి, పెద్ద పెద్ద నాయకులను పిల్చుకొనివచ్చి వేడుకగా జరిపారు. తర్వాత ఎందువల్లనో మానేశారు. అధికారం పోయింది; అధిక్యత తరిగింది; ఎంతశ్రమపడినా, ఎన్నికష్టాలకు గురిఅయినా కాలం కలిసిరాలేదు; నాయకుడికి తమమీద విశ్వాసం ఏర్పడలేదు; అపవాదులు, అభియోగాలు, ఆశాభంగాలు, అవమానాలుతప్ప ఆదుగు ముందుకు జరగలేదు. మునిసిపాలిటీ రాలేదు; సెంట్రల్‌బ్యాంకు చేజిక్కలేదు; మంత్రిత్వమూ ఎండమావి అయిపోయింది. అభ్యుడు విసిగివేసారిపోయారు. ఈవిసుగు నుండి పుట్టిందో, లేక ఎవరైనా గిలి కలిగించారో తెలియదుగాని, ఏడాదైతే తమ 'ఇలవేలుపు' వర్ధంతి జరపడం మానివేశారో, అప్పటినుండి రాజకీయంగా తమకు శనిపట్టుకున్నదనేఅనుమానం అనంవారిలో బలపడింది. దానితో ఈ సంవత్సరం

—తరువాత 8 వ పేజీలో

Welcome to a Glorious Future

For 'on-the-spot' admission into Universities in

U. S. A., U. K., AUSTRALIA

for M.B.A. and other degrees, meet us at

HOTEL SIMHAPURI, NELLORE

on Sunday & Monday, March 5th & 6th, 89

Timings: 9 A. M. to 6 P. M.

AMERICAN PROSPECTS

Darapaneni Bldgs., Near Overbridge

GUNTUR - 522 004, (Phone : 30773).

డా॥ యం.డి. ఆజీమ్ మొహిద్దీన్ M.D.S.

మద్రాస్ డెంటల్ కాలేజి ప్రొఫెసర్

పర్మనెంటు పళ్ళు కట్టుట వైటాలియం మెటలుతో పళ్ళు నిర్మించుట, గ్రహణం పలవ అంగిలి, పెదవి పోయినవారికి APTURATORE తో సరిచేయుటయందు నిపుణులు

5-3-89 తేది ఆదివారం వచ్చెదరు

డాక్టర్ సి. రాధాకృష్ణ M.D.S.

అసిస్టెంట్ ప్రొఫెసర్ డెంటల్ కాలేజి, మంగుళూరు

పలువరుసల హెచ్చుతగ్గులు క్లిప్పులద్వారా సరిచేయు నిపుణులు

ఈ నెల 11, 12 తేదులలో వచ్చెదరు

పై డాక్టర్లందరు మా వైద్యశాలయందు కలుసుకొని వైద్యము చేయించుకొనవచ్చు.

డాక్టర్ జి. కొండారెడ్డి B.D.S.

దంతవైద్యశాల, శంకరాగ్రహారం, నెల్లూరు ఫోన్: 7235

మీ ఉజ్వల భవిష్యత్తుకు ఆహ్వానము!

అమెరికా, ఇంగ్లండు, ఆస్ట్రేలియా దేశాలలో

M.B.A., మరియు అనేక ఇతర విద్యార్హతల కొరకు

హోటల్ సింహపురి నెల్లూరులో

మార్చినెల 5, 6 తేదీలు (ఆది, సోమ వారాలు)లో సమ్మానించి సంప్రదించండి.

వేళలు: ఉ. 9 గం. నుండి సా. 6 గం. వరకు

AMERICAN PROSPECTS

Darapaneni Bldgs., Near Overbridge,

GUNTUR-522 004 (Phone : 30773)

జమాఖర్చులు

మూడు బడ్జెట్లు

వారం రోజుల వ్యవధిలో - ఫిబ్రవరి 24, మార్చి 1 తేదీల మధ్య - మూడు బడ్జెట్లు వెలువడ్డాయి. రాష్ట్ర బడ్జెటు, రైల్వే బడ్జెటు, కేంద్ర ప్రభుత్వ బడ్జెటు. ఎన్నికల సంవత్సరం కాబట్టి ఇటు కాంగ్రెసు, అటు కాంగ్రెసేతర పక్షాలు ఎవరి బడ్జెట్లని పరస్పరం వ్యాఖ్యానించు కుంటున్నాయి. అది సహజం!

ఈ సంవత్సరం మూడు బడ్జెట్లూ సుప్రసన్నంగా వుండడం విశేషం. అంటే సామాన్య ప్రజలను కొత్త కరుణించాయన్న మాట. ఎన్నికల దృష్టిలో పెట్టుకొనిగాని, మరిదేనివల్లగాని వారినెత్తిన పన్నుల బండ పడవేయకుండడం ఒకవిధంగా సంతోషించదగినవిషయమే!

ఆంధ్రప్రదేశ్‌ది లోటుబడ్జెటు; 290 కోట్ల 39 లక్షలు లోటు. కాని కొత్తపన్నుల ప్రస్తావనలేదు. ఇప్పుడే బడ్జెట్ తీరవేరు. పూర్వం పన్నులు వేయదలచుకుంటే అవి బడ్జెట్లోనే ఒకభాగమయ్యేవి. ఇప్పుడు బడ్జెట్‌లో పన్నులుండవు. కాని వడ్డింపులంతా బడ్జెట్‌కుముందో వెనుకో జరిగిపోతున్నాయి. అందువల్లనే బడ్జెట్‌లో కొత్తపన్నులులేవంటే సంతోషించలేము. ముందున్న మునక్కాయందగకోసం ఎదురుచూపులతప్పు! అభివృద్ధి అంటే అన్నగారిఅవగాహనవేరు. కిలో రెండురూపాయల బియ్యం, వస్త్ర దానంవగైరాలు ఆయనదృష్టిలో అభివృద్ధిక్రిందలెక్క. కాని అవి పేద వారినిచిరస్థాయిగా పేదవారుగానే వుంచదమనేవాస్తవాన్ని ఆయనగ్రహించరు. అందువల్లనే ఇరిగేషను, విద్యుచ్ఛక్తిలవిటరపద్దులకంటే సాంఘిక సంక్షేమం పేరుతో వున్నపద్దుదే పెద్దభాగం. ఈ ఐదేళ్ళలోనే విద్యుచ్ఛక్తి విషయంలో అడుగునపడిపోయాం. జనవరిలోనే కోత దౌర్భాగ్యస్థితికి దిగజారాము. పర్యవసానంగా పరిశ్రమలు, వ్యవసాయోత్పత్తులుకూడా క్షీణించి రామారావు గద్దెదిగేలోగా రాష్ట్రం అన్నిరంగాలలో దివాలా తీసితీరుతుంది!

రైల్వే బడ్జెటులో ప్రయాణీకుల చార్జీలు పెంచనందుకు మంత్రి మాధవరావుసింధియా అభినందనీయుడే. కాని కొన్ని నిత్య జీవితావసరవస్తువులను మినహాయించినా, రవాణాచార్జీలు పదకొండు శాతం పెంచినందువల్ల దానిభారం సామాన్యునిమీద కూడా పడక తప్పదు. అదీకాక 878కోట్లరూపాయలు అదనపు ఆదాయం వస్తుంది, అందులో 805 కోట్లు డివిడెండుక్రింద ప్రభుత్వ ఖాతాకు జమకట్టగా నికరంగా మిగిలేది 140 కోట్లు మాత్రమే. ఈ మొత్తం ప్రయాణీకుల సౌకర్యాలను పెంచడానికి, సిబ్బంది సంక్షేమకార్యక్రమాలకు, ఇతర అభివృద్ధిపథకాలకు ఏమూలకొస్తుంది? రైలుచార్జీలు పెరగలేదనే సంతోషంతప్ప, రోజురోజుకు పెరిగిపోతున్న ప్రమాదాలమాటఏమిటి?

ఇక కేంద్రబడ్జెటుకు సంబంధించి కొత్తపన్నులద్వారా 1287 కోట్లు రాబడివచ్చినా, మొత్తం లోటుమాత్రం తక్కువకాదు - 7337 కోట్ల రూపాయలు! ఆర్థికమంత్రి ఎంత భరోసా మాటలు చెప్పినా ద్రవ్యోల్బణపు దుష్ప్రభావం ఎక్కువగావుండదా అనే భయసందేహాలు కలుగుతున్నాయి. దీన్ని ఎలక్షన్‌బడ్జెటు అంటున్నారు; అంటే సామాన్యులమీద భారంమోపని బడ్జెటు అనిభావం. కాని మధ్యతరగతి వారి పట్ల కాఠిన్యంవహించినబడ్జెటు అనికూడా చెప్పుకోవడం సముచితం. నిరుపేద కుటుంబాలలో ఒకరికి వుపాధికల్పించడం, గృహవసతులు, 18-25 వేలమధ్య ఆదాయంగల వర్గాలకు ఆదాయపుపన్ను తగ్గింపు వంటిపథకాలు, వెసలుబాటులు ప్రశంసనీయమే. మత్తుపదార్థాలు, విమాన యానాలు, మారుతీకార్లవంటి వాటిమీద పన్నులు పెంచడంవల్ల బాధపడాల్సిన అవసరంలేదు. అధిక ఆదాయంగలవారిమీద అధికంగా పన్నులువడ్డించడంవల్లకూడా ఇబ్బందిలేదు. కాని దేశమంతా టెలివిజన్లు పెంచుకుంటూపోతూ టి.వి. లు మధ్యతరగతివారికి సైతం అందుబాటు కాకుండాచేయడం అర్థంలేని చర్యకాదా? గిరిజనుడి గుడిసెలో కూడా వుండే రేడియోను ప్రియంచేయడం ఏమిన్యాయం? స్కూటర్లధర పెరగడం వుద్యోగులవంటి పరిమితాదాయ వర్గాలవారిని శిక్షించడంకాదా? సిగరెట్లు ఆరోగ్యానికి చెరుపే; కాని ఈనాడు పేదవాడుకూడా నిత్యం వుపయోగించే వస్తువుకాదా అది? ఇనుముధర ఇప్పటికే ఆకాశాన్నంటుతున్నది. దానిమీద మరీ పన్నుపెంచితే మధ్యతరగతివాడు ఇల్లు కట్టుకోవడం ఎట్లాసాధ్యం? గంటచూచిచెప్పలేని నిరక్షరాస్యుడికి కూడా గడియారం ఈనాడు హస్తభూషణం. దాన్ని వారికి భారంగాచేయడం ఏమిభావ్యం?

కేంద్ర బడ్జెటు పేదల పక్షపాతిగా వుండవచ్చు. కాని మధ్యతరగతివారిపట్ల ఇంతకఠినంగావ్యవహరించడం ఎన్నికలదృష్ట్యా అయినా అధికారపార్టీకి ఎంతవరకు ప్రయోజనకారో ప్రభువులకే తెలియాలి!

జమాఖర్చులు

9-3-1939

23 పేజీల అనా

గాంధీజీపై డిసిప్లినరి చర్య

వర్కింగ్‌కమిటీవారి అనుమతిలేనిదే రాజకోట, జయపూరు సంస్థానాల్లో సత్యాగ్రహం ప్రవేశపెట్టినందుకు గాంధీజీ, పటేల్, బజాజ్ గార్లపై డిసిప్లినరి యాక్షను తీసుకోవాలని ఆ ఆ కాంగ్రెస్ కమిటీలో ఒక తీర్మానాన్ని కేదర్‌నాథ్ సైగాల్ గారు ప్రతిపాదిస్తారట.

• • •

వర్కింగ్‌కమిటీ సభ్యులు 12 మంది జాయింటుగా వంపిన రాజీనామాను కాంగ్రెసు అధ్యక్షులు బోసుబాబు అంగీకరించినట్లు 26 తేది బోసు జవాబు పంపారు.

జవహర్‌లాలు రాజీనామా బోసుకు 27 తేదివరకు చేరలేదనీ, ఆయన అభిప్రాయాలు విడిగా తనకు తెలుపమని బోసు నెహ్రూకు వ్రాశారు.

• • •

బోసుపై అభిశంసన కాంగ్రెస్ కమిటీవారికి విశ్వాసములేదని ఒక తీర్మానాన్ని కోయంబత్తూరు మిత్రకగారు ప్రతిపాదించెదనని నోటీసుయిచ్చివున్నారు.

• • •

కొత్తవర్కింగ్ కమిటీలో ఎస్. శ్రీనివాసయ్యంగార్, జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, యం. ఎస్. అణేగారలు ఎన్నుకొనబడుదురని తెలియుచున్నది.

నెల్లూరుముచ్చట్లు

16 తేది కనిగిరిలో జరిగిన జిల్లా బోర్డు మీటింగ్ విషయంలో పార్టీ మీటింగు జరగనిదే బోర్డు మీటింగు జరపకూడదు నిల్పమని ఆర్డరు యిచ్చాడట బొమ్మా శేషయ్య. అసలు పార్టీ మీటింగు జరిగిన విషయమే శేషురెడ్డి గారికి తెలిసినట్టులేదు.

ఈ విషయమై బోర్డు ప్రెసిడెంటు మీద చర్య తీసుకోమని రాష్ట్ర కాంగ్రెస్ సంఘ లోకల్‌బోర్డు యిన్‌స్పెక్టరు జనరల్ కళావెంకట్రావు పంతులు ఎం.ఎల్.ఎ. గారికి వ్రాయగా అల్లాగే! జరిగిన రిక్వెస్టు మేరకు వ్యవహారంలో అధిక ప్రసంగంగా యింటర్‌ఫియర్ కావద్దని మందలించారట బొమ్మారెడ్డిగారిని.

ఇకపైగా అలాటి అవసర ప్రకటనలు ప్రెసిడెంటుగారు ప్రతిపక్ష యోగకార్యాలు చేయవద్దని నానుడి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

శివరామయ్య రాజీనామా

దే. వి. శివరామయ్య పంతులుగారు నెల్లూరు మునిసిపల్ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారని తెలుస్తున్నది. పార్టీసభ్యుల్లోనే అసంతృప్తి వున్నప్పుడు ఏంచేస్తారుపాపం.

నెల్లూరు కొత్తజబ్బులు

నెల్లూరుటౌనులో: సెరిబ్రోస్పైనల్ మెనింజైటిస్ అనే జ్వరం మద్రాసు, కలకత్తా పట్టణాల్లో కొత్తగా వ్యాపించి ఉపద్రవకారిణియై ఆకస్మికమరణాలు కల్గిస్తున్నది.

నెల్లూరుటౌను ఆరాచిపేట తక్కోలం వెంకటనరసింహగారి కుమార్తె వెంకట సర్వమ్మ అను 10 సం॥ల అమ్మాయికి గత 23 తేది యీవ్యాధి కనిపించినది. వెంటనే పెద్దాస్పత్రికి తెచ్చారు. జిల్లా డాక్టరు గణపతయ్యరు బాలాత్రిద్దగా చికిత్సచేశారు. కాని దురదృష్టవశమున ఆమె 26 తేది రాత్రి ఆసుపత్రిలోనే మరణించింది.

పసిపిల్లల మనసులలో కుటుంబ నియంత్రణ ప్రచారపు విషబీజాలు!

కుటుంబనియంత్రణ ప్రచారం రాను రాను మరీ దుర్భరమైపోతున్నది. ఈమధ్య కొంతమంది చదువుకొనే పసిపిల్లలు తెల్లని బెలూన్లతో ఆడుకోవడం గమనించాను. వాటిని పరిశీలిస్తే ప్రతివారిదగ్గర నిరోధ్ ప్యాకెట్లు బయటపడ్డాయి. అసలు అలాంటివి పిల్లలకు అందుబాటులో వుంచడమే హీనమైన విషయం. పైగా వాటిని బెలూన్లని నామకరణంచేసి బాహాటంగా పసిపిల్లలకు బంకుల్లో అమ్మడం మరీ దారుణమైన విషయం. ఈ ప్యాకెట్లపైన వేసినబొమ్మలు ఆ పసిపిల్లల భవిష్యత్తుపై ఎంతటి విష ప్రభావాన్ని చూపిస్తాయో మనం ఊహించుకోవచ్చు.

జనవాణి

టి. వి లలో, సినిమాలలో ఈ ప్రకటనలను చూచిచూచి విసిగిపోయిన మహిళలకు చివరకు వీధుల్లోకూడా కలదించుకునే పరిస్థితి ఏర్పడుతూంది. ఎంతో గొప్పదిగా, ఎంతో పవిత్రంగావుండే మన సంస్కృతి నీచంగా బజారుకీడ్చబడుతూంది. సంతానాన్ని తగ్గించుకోవాలని ప్రజలకుచెప్పాల్సిందే. దీన్ని నరూకాదనరు. కాని ప్రచారానికి ఇంతకుమించి మార్గాలు లేవా? అసలు ఇలాంటి వస్తువులను ఫ్రీగా పంపిణీచేసే వాళ్ళకు అమ్మడమేమిటి? పసిపిల్లలు వీటివ్యాపారంవల్ల ఎంత నీచస్థితికి దిగజారిపోతారో ప్రభుత్వమే ఆలోచించాలి. వీటి అమ్మకంమీద ఆంక్షలు విధించి, ఎవరి కంటే వారికి అమ్మకుండా, విచ్చలవిడిగా ఫ్రీగా దొరకకుండా నిరోధించాలి.

నెల్లూరు —ఒక మహిళ.

జీతాలకునోచుకోని గ్రంథాలయ సిబ్బంది

జనవరినెలనుండి శాఖాగ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బందికి ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. పదిహేనునెలలుగా ఆ పత్రాలు రావోకూడా తెలియడంలేదు. ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు రావడంలేదంటున్నారు శర్మగారు. రెండు నెలలకుపైగా జీతాలు లేకపోవడంతో ఉద్యోగులు నానా అవస్థలుపడుతున్నారు. సిబ్బందికి జీతాలు లేకపోవడమేకాదు, కొన్ని గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఫర్నిచర్‌కూడా వుండడంలేదు. అందువల్ల పాఠకులు క్రిందకూర్చుని చదువుకోవాల్సివస్తూంది. ఊరికో గ్రంథాలయముంటుంటూ గ్రంథాలయాలు ఎక్కువ చేశారేకాని, సరియైన వసతులు కల్పించ

— తరువాయి 12వ పేజీలో

• అశ్రుతర్పణం •



జననం : 11-9-1966 మరణం : 29-2-88

చిన్నవాడైనా అందరిచేత మంచిననిపించుకొని, అకాలంగా మృత్యువాతబడి మాకు దూరమైన

మా చిన్ని

పెనుబల్లి గిరిధర్

స్వర్గస్తుడై 28-2-89 కి సంవత్సరం నిండింది. వారి పవిత్రాత్మకు దైవసన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ, అశ్రుతర్పణం అర్పిస్తున్నాము.

నిన్ను మరువలేని

పెనుబల్లి శ్రీనివాసులు, M.R.O. మాతల్లి వసుంధర

తల్లిదండ్రులు

జితేంద్ర, చక్రధర్-అన్నలు

సుమతీ-మల్లికార్జున్-అక్క, బావ

ఆక్రమిస్తే అడిగేవాడేడి?

[illegible]

స్థలంగా మార్చుకొంటుంటేనే అడిగేదిక్కు లేదు. దుకాణాల ముందు ఫుట్ పాత్ లను దాటి ఆక్రమించి వస్తువులు పెట్టి కూడా నెల్లూరు పోగతోటలో కనిపిస్తాయి. కాని వాటిని సంబంధించిన అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోలేదు. స్పష్టంగా కళ్ళకు కనబడుతున్నా ప్రజలు పాదచారులు నడిచే వీలు లేక రోడ్లపైనే నడవవలసి వస్తోంది.

సింహపురి శోభ చూడర బాబూ!

అసలే నెల్లూరు రోడ్లు ట్రాఫిక్ రద్దీతో ఇరుకైపోయి, వాహనాల నడపలేక సతమతం అవుతున్నారు. దానికి తోడు ఈ ఆక్రమణలు కూడా తోడైతే, రోడ్లు ఇంకా ఇరుకై ప్రమాదాలు చేయాల్సి వస్తుంది! మునిసిపల్ అధికారులు అంతదాకా కళ్ళుమూసుకునే వుంటారేమోనని!

(ఫోటోలు : శ్రీ వి. ఆనందరామయ్య, న్యాయవాది.)



ఇదీ పొగతోట సుందర దృశ్యమే! ఆ ట్రాక్టర్లకు పోను మిగిలిన స్థలమే మనం రోడ్డుగా వాడుకోవాలి! తప్పదు!



పొగతోటలోని ఒక హోటల్ వు రోడ్డే స్టోర్ రూము. కర్రలు, బొగ్గు, పొట్టు, లడిలరాలతో రోడ్లు నెల్లా నింపేసివున్నారో చూడండి.

అయితే వారు స్వంతస్థలం కూడా లేని వారు; అనుకుంటే ప్రజలు, పాదచారులు పిల్లాపాపలతో వెళ్ళవలసి వస్తుందన్న రావు లేదు. ప్రాణాలు పణంగా పెట్టుకుని బ్రతికే వారున్నారు; కాని ఎక్కువమంది వ్యాపారులు సిటీలో కూడా రోడ్లను దురాక్రమించి తమ స్వంత సొత్తుగా చేసుకుంటున్నారు. అయితే ఈ కన్పడుతున్న పనులు చేసే అధికారులు; మునిసిపల్ అధికారులు అక్కడికి వచ్చినప్పుడు కనబడకుండా పోతారు. అవి పడివున్నా, పడేటట్లు చూడగల సర్దా వున్నవారు వ్యాపారస్తుడు. అడిగేవారు లేనప్పుడు నగరంలోనే వున్న కర్మ-పూర్తి రోడ్డునే తమ అబ్బసొత్తుగా భావించి, ఆక్రమించుకొంటారు.

మనుషుల రక్తంతో టౌను బస్సులు శుద్ధి చేస్తున్నారు యజమానులు!

నెల్లూరు టౌను బస్సులు మరొక యువకుని నెత్తురు తాగాయి. కామాక్షి థియేటర్ లో పనిచేసే సుధాకర్ అనే పాతికేళ్ళ యువకుడు 24 వ తేది రాత్రి దర్గామిట్ట, దేవీ కళ్యాణ మండపం సమీపంలో టౌనుబస్సులకింద మృత్యువాత పడ్డాడు. సైకిల్ పై రోడ్డుమీదుగా పోతుండగా; రెండు టౌను బస్సులు ఒకదానిని ఇంకొకటి ఓవర్ టేక్ చేయడంకోసం పరుగెత్తుతూ వేగంతో, రోడ్డు పై అడ్డదిడ్డంగా పక్కకు వచ్చి సైకిల్ ను గుద్దాయట. సైకిల్ తోసహా పడిన ఆ యువకుడికి తలపగిలింది; కాళ్ళు పచ్చడైపోయాయి. మద్రాసు ఆస్పత్రిలో కోలుకొంటున్నాడు. ఆ ప్రమాదంలో అతను బ్రతికి బయటపడడమందే, అతడి అదృష్టమనాలి!

రాత్రిపూట ఆ సెంటర్ లో ఎప్పుడూ లైట్లు వెలగవు; కనీసం ఆ పరిసరాల్లో చీకటిగా వుంటుంది. రోడ్డుమధ్యలోని ఎర్రమట్టి వానకు కొట్టుకుని పోయి కాలువలుగా ఏర్పడివుంది. అందువల్ల సైకిలు వాడు, ఏ వాహనమూ ఆ ప్రాంతంలో రోడ్డు దిగి, పక్కకు తప్పుకోవడం అసాధ్యం. పాదచారులు రోడ్డుదిగలేక, మృత్యుపిశాచంలాంటి బస్సులను చూసుకుని నిలబడిపోవడం తప్ప ఏమీ చేయలేరు.

పౌరులు పూనుకోకుంటే ఈ నరబలులు ఎప్పటికీ ఆగవు!

టౌనుబస్సుల్ని తప్పించుకోలేక, రావుకు వెంట్రుకవాసి దూరంలో, రక్షింపబడ్డారు.

నెల్లూరులో ఈ రాకాసి టౌను బస్సుల కోసం అత్యధిక సంఖ్య నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. తమ నిర్లక్ష్యంవలన, తమ విచ్చలవిడి వలన, రాను బస్సు డ్రైవర్ల క్రింద మనుషులు పచ్చడై పోతున్నా, రక్తంతో రహదారులు ప్రవహిస్తున్నా టౌను బస్ డ్రైవర్ల యజమానులలో చలనం లేదు. టౌన్ లో, ఇంకా టౌను బస్సుల వల్ల ప్రమాదాలను తీసుకుంటున్నారు వారు.

ఏడాదిలో తమ బస్సులు జాతీయమై పోతాయన్న సందర్భంలో ఏ యజమానీ తమ వాహనాలకు పాసింగ్ రిపేర్ల కైనా చేయించడం లేదు. మున్సిపాలిటీ ఆధీనంలోని ప్రైవేటు బస్సులు పాత ఇనుపసామాను క్రింద అమ్మడానికి సైతం పనికి రాని స్థితిలో వున్నాయి. వాటికి బ్రేకులుండవు; డ్రైవరుకు వాహనంపై అదుపు వుండదు; స్టీరింగు ఎడమవైపుకు త్రిప్పితే, బస్సు కుడివైపుకు తిరుగుతుంది; కొన్ని బస్సులకు హారను వుండదు. వెనుక ఆ ధారం కూడా వుండడంలేదు. గాలివీచినప్పుడు లోపలికి దూరే దుమ్ముధూళితోనూ ప్రయాణీకులు

—కొరవ 11 వ పేజీలో

బెంగుళూరుకు మరిరెండు కొత్తబస్సులు

ఆర్. టి. సి. వారు కొత్తగా ప్రవేశపెట్టిన నెల్లూరునుండి బెంగుళూరుకువెళ్ళే సూపర్ డీలక్స్ బస్సును రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 26 వ తేది రాత్రి ఆర్ టి సి బస్ స్టేషన్లో ప్రారంభించారు. ఈ బస్సు నెల్లూరులో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరుతుంది. నెల్లూరునుండి బెంగుళూరుకు వెళ్ళే సెమిలగ్జరీబస్సుకు బదులుగా కొత్తగా ప్రవేశపెట్టబడిన సూపర్ డీలక్స్ బస్సుకు ఓ. వి. వ. కే శ్రీ దేగా నారసింహారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ బస్సు రాత్రి 10 గంటలకు నెల్లూరు నుండి బయలుదేరుతుంది.

ఇపుడు ఆర్. టి. సి. నెల్లూరునుండి బెంగుళూరుకు 4 సెమిలగ్జరీ బస్సులు, 8 సూపర్ డీలక్స్ బస్సులు నడుపుతున్నది. నెల్లూరునుండి 334 కిలోమీటర్ల ప్రయాణించే 36 సీట్లుగల ఈ బస్సులో ఛార్జీ రూ 66.50 లు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్. టి. సి. రీజనల్ మేనేజరు శ్రీ యం. హనుమంతరావు డివిజనల్ మేనేజరు శ్రీ పి. వి. వి. ఆర్. శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

బెంగుళూరుకు కొత్త బస్సులు వేయడం అభినందనీయమేగాని వున్న బస్సులను సక్రమంగా నిర్వహించడమూ జరగాలి!

ఇవి అంతర్ రాష్ట్ర బస్సులు కావడం, నెల్లూరుకు చాలాదూరం పోతుండడంతో డ్రైవర్లు, కండక్టర్లు ఇష్టారాజ్యమైపోతున్నదని కొందరు విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారు. ఉదయం ఇక్కడ బయల్దేరే

సింహపురి

బస్సును మధ్యాహ్నం భోజనానికి చిత్తూరులో ఆపుతున్నారట. అయితే బస్సును తమ వ్యక్తిగత మొగమాటాలకోసం మాంసాహార భోజనహోటల్ ముందు నిలుపుతున్నారట. ఆ దుష్ప్రవర్తనం ఎక్కడా శాకాహార హోటల్ లేనపోవడంతో ప్రాణానికొస్తున్నదని, తిండి లేకుండానే బెంగుళూరుకు పోవలసి వస్తున్నదని ఒక విద్యార్థి ఫిర్యాదు చేశారు.

ఇంకొక విద్యార్థి చెప్పడం-రాత్రిపూట బెంగుళూరునుండి బయల్దేరే బస్సుడ్రైవర్లు రాగి బండితోలుతున్నారని, మత్తు కల్గిందన్న సారాయి కొట్టమందునిల్పి, కాఫీ హోటల్ కు పోయివచ్చేనంతదాకా మంచి పట్టిస్తున్నారట. మొన్నొకరోజు ఒక డ్రైవరు బెంగుళూరు సిటీలోనే రోడ్డు దివైడర్ల పైకి బస్సు ఎక్కించి భీభత్సం సృష్టించారట.

—కొరవ 8 పేజీలో

శ్రీ కామాక్షితాయి సహాయం

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ-నెల్లూరుజిల్లా

వేలం టెండరు ప్రకటన

నెల్లూరుజిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలం, జొన్నవాడ క్షేత్రమున వేంచేసియున్న శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానమునందు ఈ క్రింద కనుపరచిన హక్కులను తేది 10.3.89 ఉదయం 11 గం॥ నుండి సదరు దేవస్థానం కార్యాలయమువద్ద బహిరంగవేలం వేయబడును. వేలం షరతులను కార్యాలయము పనివేళల యందు కార్యనిర్వహణాధికారి వారిని సంప్రదించి పొందవలసినదిగా కోరుచున్నాము.

— హక్కుల వివరణ —

1) కొబ్బరిచెక్కల సేకరణ హక్కు- 1.4.89 తేది నుండి 31.3.90 తేది వరకు (ఒక సంవత్సరము)
2) ప్రసాదములను విక్రయించుకొను హక్కు- 1.4.89 తేది నుండి 31.3.90 తేది వరకు (ఒక సంవత్సరము)
3) తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు- 1.4.89 తేది నుండి 31.3.90 తేది వరకు (ఒక సంవత్సరము)
4) మామిడితోట సర్వే నెం. 16/3, 18/2, విస్తీర్ణము య 6.00 (ఫల సాయపు హక్కు) (ఒక సంవత్సరము) 1.4.89 తేది నుండి 31.3.90 తేది వరకు

- టెండరు ప్రకటన -

1.4.89 తేది నుండి 31.3.90 తేది వరకు అనగా 1989-90 ఆర్థిక సంవత్సరమునకు దేవస్థానమునకు కావలసిన దీపారాధన నూనె వస్తువులు బ్రహ్మోత్సవం, దసరా పండుగల అవసరమైన వస్తువుల ప్రింటుచేయుట 16-3-1989 తేది లోపల టెండర్లు కార్యనిర్వహణాధికారికి చేరునట్లుగా పంప కోరడమైనది.

-ము, సుబ్బరామయ్య

కార్యనిర్వహణాధికారి

విలేఖరులు కావాలి!

జిల్లా పైతు వారపత్రికకు ఈ దిగువ కేంద్రాలలో విలేఖరులు కావాలి; ఆసక్తి, పత్రికా రచనపట్ల అభిరుచి, అనుభవం, వార్తాసేకరణ అనుభవం కలిగిన విద్యావంతులైన యువకులు దరఖాస్తు చేయవచ్చు. ప్రతిభను బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడుతుంది.

గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, కోట, వాకాడు, వెంకటగిరి, రాపూరు, ఉదయగిరి, వింజమూరు, కనిగిరి, కోవూరు, ఇందుకూరు పేట, వెంకటాచలం.

సింహపురి

-సంపాదకుడు

ఆక్రమణల తొలగింపును అందరూ సమర్థించాలి!



28 తేది ఉదయం వెల్లూరు రి. ఎస్. పి. తొండరపాటుపు నిరసనగా ఖుజుబుజెల్లూరు ఆక్రమణదారులతో సదరుపెట్టి ప్రసంగిస్తున్న మాజీ మంత్రి అనం సంజీవరెడ్డి, ప్రక్కన జె. కె రెడ్డి.

"తెప్పలుగా కప్పలు పదివేలుచేరాయి సుమతి!"

మాగ్రిగా శ్రీ అనం రామనారాయణ రెడ్డి నెల్లూరుపట్టణ తొలవర్యతిని ఎరిగిన వీడుదూస్తే సుమతీశతకకారుడు ఎంత దూర దృష్టి కల్గినవాడోగదా అన్పించింది. ఆది కాల కడపుతో పదేళ్ళుగా వీడుపడివుండిన ఆనంవారి లోగిలిలోకి మంత్రిక్యమనే కొత్త సీడు పచ్చి వేరగానే ఎంత సంబరమో, ఎంత వరంవమో, ఎంత ఆనందమో, ఎంత బవం రద్దీతో చెప్పలేము. ఎక్కడెక్కడివారో, ఎప్పటెప్పటివారో, ఎన్ని పాట్టింలారో, ఎంతోకాలంనుంచి దూర దూరంగా వున్న వారు అక్కడ చేరి పోయారు; ఆప్యాయతలు కురిపించారు; ఆదరణ ప్రదర్శించారు; పూమాలలతో శూంపెట్టారు; పొట్లతో చెన్నల దిమ్మెక్కించారు; పొగడ్తలతో తడిపేసారు; తమ దగ్గరితనం ప్రదర్శించడానికి తొక్కుకున్నారు; త్రోసుకున్నారు; మంత్రిని కొగలించుకున్నారు; నలిపి పారేశారు; చెవిలోచేరి గుసగుసలాడారు; వర్ణిక్కున నిలబడి ఫోటో తెర్తుకున్నారు; గొంతు చించుకుని జేజేలంటూ అరిచారు; మంత్రి మాట్లాడిన ప్రతిమాటకూ చప్పట్లుకొట్టారు; ఆయన నవ్వితే నవ్వారు; నడిచిన దారిలో పూలదీపాలపరిచారు; హారతులు పట్టారు; అర్చనలు చేయించారు. ఒకటేమిటి అన్నీ చేశారు. ఆ సంరంభంచూస్తే సుమతీశతక కారుడు శ్లోకం వర్ణించినట్లనిపించింది అందుకే.

''ఎప్పుడు సంపద గల్గిన
అప్పుడు బంధువులొత్తురదియెట్లన్నన్
తెప్పలుగ చెరువునిండిన
గప్పలు వదివేలుచేరు గదరా సుమతీ''

* * *

రామనారాయణరెడ్డి 26 తేది ఉదయం గూడూరులో రైలు దిగాడు జిల్లాలోని తెలుగుదేశానాయకులందరూ-పైకి ఉరి దేగంతోనూ స్టేషన్‌లో హారై లం ఒక మూలనేని మనంగా స్వాగతించారు. ఎమ్మెల్యే శ్రీ దుర్గా ప్రసాద్ మంత్రికి మాల్రం దివిక పెట్టాడు; మంత్రితో పాటు తమకూ పెట్టుపోతారా అని భోట్లో నీమ్మాంచుకుంటూ ఎదురుచూసిన పాత్రిక లేయంను మర్యాదగా మెడపట్టి బయటకు

—కొనవ 12వ పేజీలో

మంత్రి చేలుకోని మంత్రితే బొట్టు పెట్టాడు!

26 తేది సాయంత్రం ట్రంకు రోడ్డు మీదేగంపూలో రామనారాయణ రెడ్డికి ఒక తెలుగు యువకిశోరం రక్తతిలకం దిద్దుతానని ముందుకొచ్చాడట; మంత్రిగారు ఒక్కనిమషంసేలబ్బాడు. ఆయన మీదు హఠాత్తుగా మంత్రిపీఠం తన చేతిలోకి వీసుకొని క్షేరుతో పద్దున కోసి, ఇల్లున కారిన రక్తాన్ని తన చేతితో అద్దుకుని మంత్రికి 'రక్త తిలకం' పెట్టారు. తెప్పపాటులో జరిగిపోయింది ఈ ప్రహసనం. పాపం మంత్రిగారు తన పెత్తిరుదు డాక్టర్ శ్రీధరరావును పిల్చుకుని రెండు ఇంజక్షన్లు చేయించుకుని, పెద్దకట్టు కట్టించుకోవలసివచ్చింది.

ఆ తెలుగు వాడపడితేనో పెట్టి అన్నగా సవలకు పంచితే కాగం టుందంటే!

వాటాలు లేకుండా ఉద్యోగాలిస్తారట- మనల్నినమ్మమంటాడు కావలి ఛేర్మన్!

కావలి మునిసిపాలిటీలో కొత్తగా ఉపాధ్యాయులను ఎన్నిక చేసే విషయంలో వ్యక్తిగత ప్రాపకవాదానికి పెద్దపీట వేస్తూ, కొన్ని లిస్టు, ఇరగ రాజకీయ వాటాలు పర్సంటేజీలు లేవని ముప్పవల్ ఛేర్మన్ డాక్టర్ యం. వ్యాకారనాయుడు తెలిపాడు. ఉపాధ్యాయుల ఎన్నికలో ముప్పవల్ ఛేర్మన్‌గాని, వైస్ ఛేర్మన్ కమిటీమెంబర్లుకాని చేయగల్గించేమీ లేదని, వ్యక్తిగత సిఫార్సులు ఇవాళ వచ్చినా ప్రోత్సాహించబోనని వెలిబుచ్చాడు. వ్యక్తిస్వాతంత్రంలో ఉద్యోగాలివ్వడం జరుగుతుందనికూడా శ్రీ వ్యాకరనాయుడు స్పష్టంచేశాడు. మనుషుల్ని చంపే, మనుషుల్ని తీసేస్తాం చెప్పండి

కావలిలో కర్ఫ్యూ పాక్షికం

కావలి మునిసిపాలిటీ కార్యాలయంలో 26 తేది పాక్షికంచేసిన కర్ఫ్యూ పరిధిని ఈ రోజు ఉదయం 6 గంటలనుంచి ఎత్తివేస్తున్నట్లు కావలి డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎ. ఎస్. కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కర్ఫ్యూ ఉదయం 6 గంటలనుంచి సాయంత్రం 6 గంటలవరకు అమలులో ఉంటుందని ఆయన తెలిపారు.

చింతవరం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలి:

ముత్తుకూరు మండలంలోని ఐదు గ్రామాలు పల్లం, మొహిది, లింగవరం, వరగలి, మన్నెంగుంటు గుమ్మళ్ళదిబ్బ గ్రామాలను ఇవ్వరు చిల్లకూరు మండలంలోకిగాని వట్లు తెలుస్తున్నారు. కాబట్టి మూడు కేంద్రాన్ని చిల్లకూరు మండలంలోని చింతవరంలో ఏర్పాటుచేస్తే ప్రజలకు రాలా సౌకర్యంగా వుంటుంది. చింతవరం గ్రామంలో యిప్పటికే బాస్మిటల్, బ్యాంకు, హైస్కూలు, పెరిహోదాన్నోంది మున్నగు వసతిసౌకర్యాలున్నాయి. వీటికి స్వంతభవనాలుకూడావున్నాయి. ఆదువల్ల చింతవరం గ్రామంలో మండల కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అంటున్నారు గూడూరునుండి శ్రీ పెద్దేది గోపాలరెడ్డి. ఈ సూచన సమంజసమైందిగానే కనపడుతుంది. చింతవరం గ్రామాలను చిల్లకూరు మండలంలో చేర్చడంవల్ల పోలాటి విషయం సామాన్య

-కొనవ 10 వ పేజీలో

జిల్లావార్తలు

ఇండ్లు అమ్మబడును

వర్ధమాన్య యం. ఐ. బ్యిల్డర్స్ ఆఫీసు ఎదురుగా రామనగరలో రెండు ఇండ్లు అమ్మబడును. ఆక్యూపెన్సీ 30 అంతకుమించి స్థలములో 12 కాలం చదువుంది

వివరములకు:

ఆర్. వి. కన్‌స్ట్రక్షన్స్

14/291, తుర్పు కాళ్లెక్ట్

కావలి, నెల్లూరు. 524 001. ఫోన్: 6869.

Statement about ownership and other particulars about the News Paper

ZAMIN RYOT (Telugu Weekly)

Nellore - Andhra Pradesh

Form IV (See Rule 8)

1) Place of Publication : 17/170, Thipparajuvari Street, Nellore (A. P.)
2) Periodicity of Publication : Weekly
3) Printer's Name : N Dolendra Prasad
Nationality & Address : Indian 17/170, Thipparajuvari St., Nellore. AP
4) Publisher's Name
Nationality & Address : do
5) Editor's Name : do
Nationality & Address : do
6) Names and Addresses of the Individuals who own the Newspaper and partners or Share Holders holding more than one percent of the total capital:

Zamin Ryot Committee:

1. Sri N. Sree Ramamurthy -President
A. K. Nagar, Nellore-4
2. Sri T. Vanamali -Secretary
Near Spinning Mill Colony
A. K. Nagar, Nellore-4
3. Sri N. Dolendra Prasad Member
Zamin Ryot Buildings Nellore-1
4. Sri N. Kosala Ram Member
No. 8, Sriram colony
Abhiramapuram Madras-18
5. Sri N. Yaminichandra Member
Revenue Colony, Nellore-4

I, N. Dolendra Prasad hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

N. DOLENDRA PRASAD, Publisher.

నెల్లూరు లచ్చెమ్మట్లు

విహార్మకుడు

రామనారాయణ రెడ్డి

కోర్టు ఆ వ నా ఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి 6 తేది నెల్లూరు రావచ్చునని అనధికార వర్తమానం ఇంకా ధృవపడలేదు. 11, 12 తేదీలలో మాత్రం గ్యారంటీగా వస్తారట.

గండిపాళెం నీళ్లు- కలెక్టరు వివరణ

గండిపాళెం నుండి, రాళ్లపాడు రిజర్వాయర్‌కు నీళ్లమళ్ళింపు విషయంలో తన ప్రమేయమేమీలేదని కలెక్టర్ శ్రీ గొప్పం రాజా తెలియజేశారు. గతవారం మా వార్తపై ఆయన వివరణనిస్తూ నీళ్ళు మళ్లించమని తాను ఆదేశమివ్వలేదని, ప్రభుత్వమే ఉత్తర్వు జారీచేసిందని; 26 తేది సమావేశం ప్రకటనవాలమధ్య మర్యాత్రంతేయడానికి ఏర్పాటు చేసిందికాదని. గండిపాళెం రిజర్వాయరునీళ్ళు, దానిఆయకట్టు అంతటికీ సక్రమంగా వినియోగపడేటట్లు తీసుకోదగిన చర్యలవిషయమై రైతులతో మాట్లాడడంకోసం ఏర్పాటుచేసిందని చెప్పారు కలెక్టరుగారు.

చమత్కార ధోరణిలో, మేము చేసిన వ్యాఖ్యలు కలెక్టరుగారిని నొప్పించినట్లున్నాయి; మావ్యాఖ్యలో వేరే ఉద్దేశ్యమేదీ లేదు. అదివారిని నొప్పించివుంటే విచారం వ్యక్తంచేస్తున్నాము.

అప్పుల వసూళ్ళు- రైతుల్లో గగ్గోలు

జిల్లా సహకారబ్యాంకు అధికారులు అప్పు వసూళ్ళపేరుతో ఊళ్ళమీద పడుతున్నారు. మొంగోలుకుపై కోటలు ఇవ్వ డివ్వడే పూర్తికావస్తున్నాయి; ఐ ఆర్ 20 కోతకురావడానికి ఇంకా వ్యవధివుంది. ఈ సమయంలో రైతుల దగ్గర చెల్లిగవ్వ కల్పులుండవు. అది తెలిసీ అప్పులు కట్టమని గొంతుమీద కూర్చోవడం దుర్మార్గం. పైగా తగినవ్యవధికూడా ఇవ్వకుండా ఇళ్ళలోని వెంబు రపేకాలు బయటకు విసిరేస్తామని బెదరిస్తున్నారట; ఇస్తుంపేరుతో భయపెడుతున్నారట. గ్రామాలలో గగ్గోలుగా వుంది.

జనరల్ మేనేజర్ గారూ! కృష్ణ గొడ్డును పితికితే వచ్చేది పాలుకాదు, రక్తం; రైతులను వృధాగా పీడించడంవల్ల మీ దివాలా బ్యాంకేమీ బాగుపడదు; పీఏ పాక్షిఃకాలలో ఎప్పుడెప్పుడు మహసూళ్ళపూర్తవుతాయో తెలుసుకుని దండకాలకు మీ సైన్యాన్ని తోలండి!

సిపిఐ బదలీ

రీఫ్ ప్లానింగు ఆఫీసరు శ్రీ వి. శ్రీనివాసరావును శ్రీకాకుళం బదిలీచేశారు. ఏడున్నర సంవత్సరం ఒకే ఆఫీసులో పనిచేసిన సమర్థుడాయన. రంమధ్యలోమారిన కలెక్టర్లందరికీ తలలో నాలుకవలె వ్యవహరించేవారు. ఆ మిత లౌక్యుడు - లోకమనిషి! ప్రభుత్వం ఆయనకు 'తెలుగుసేవా' పత్రం బహూకరించింది. 1 తేది సాయంత్రం కలెక్టరు శ్రీ గొప్పంరాజా గారి అధ్యక్షతన జరిగినసభలో ఆ పత్రం ఆయనకందజేశారు.

* * *

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకా పేట బ్రాంచి మేనేజరు శ్రీ వి. శ్రీరామచంద్రమూర్తిని తిరుపతి రీజనల్ ఆఫీసులో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా ప్రమోషన్‌పై బదిలీచేశారు; ఆయన స్థానంలో తిరుపతి నుండి శ్రీ వి. ఎం. వెంకటేశ్వర్లు నియమితులైనారు.

శ్రీరామచంద్రమూర్తి సమర్థులైన బ్యాంకు అధికారి, స్నేహపాత్రుడు.

రేప్ కేసును రాజకీయంచేశారు!

కొత్తపాళెం హరిజన అవివాహిత యువతిని ఆరోగ్యమునికి చెందిన అల్లారెడ్డి రవీంద్రరెడ్డి రేప్‌చేసినాడనే నేరారోపణను సి.పి.ఎం. వారు పూర్తిగా రాజకీయం చేసివేశారు. రేప్‌కేసులువంటి నేరాలను రేప్ కేసులుగానే పరిగణించాలి, నేరం రుజువైనా కాకుండా, నేరస్తుడు తప్పించుకోకుండా చూడడం అవసరమేగాని, దాన్నొక పార్టీ సమస్యగాచి తరంపట్ల నేరం తీవ్రతే చెల్లిపోతుంది. కొత్తపాళెం హరిజనులు తమపార్టీవారుకాబట్టి సి. పి. ఎం. వారు నెల్లూరు మొదలు హైదరాబాదు వరకు ఇన్ని రభసలు రాద్ధాంతం చేస్తున్నారుగాని, నిత్యం అనేకచోట్ల అసంఖ్యాకంగా జరుగుతున్న ఇటువంటి నేరాల విషయంలో ఇంతటి శ్రద్ధాసక్తులే ప్రదర్శిస్తున్నారా? ఇంత నిర్మొగమాటంగా నిలదీసి అడుగుతున్నందుకు మార్క్సిస్టు మిత్రులు మాపట్ల దురభిప్రాయపడకూడదని మనవి.

ఈ సమస్య మొన్న శాసన సభలో ప్రస్తావనకువచ్చింది. జక్కా వెంకయ్యగారు చర్చకుతెచ్చారు. సి.పి.ఎం. నాయకుడు శ్రీ నర్రా రాఘవరెడ్డి ప్రభృతులు కూడా మాట్లాడారు. నెల్లూరు రూరల్ ఎస్. ఐ. మీద ఆరోపణ తెచ్చారు కాబట్టి అతన్ని వెంటనే బదిలీచేస్తామని, విచారణ తర్వాత మొదట వైద్య పరీక్ష జరిపిన డాక్టర్‌తో తప్పువుంటే ఆమె మీద చర్య తీసుకుంటామనిముఖ్యమంత్రి తెలిపారు. శాసనసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం నెల్లూరు రూరల్ ఎస్. ఐ. శ్రీ షేక్ కాసిం బాలాయపల్లెకు బదిలీగావింపబడినారు. డాక్టరుకుసంబంధించి విచారణకూడా ఇంకా ఎటువంటి ఉత్తరువులూ వచ్చినట్లులేదు.

ఒకఅసాధారణమైనవిషయంఏమిటంటే- ఈ సంఘటనపుగూర్చి విచారణ జరపడానికి ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను పంపగలమనికూడా ముఖ్యమంత్రి శాసన సభలో ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో ఎన్ని వందలు వేలు అత్యాచారాలు జరిగి వుంటాయో చెప్పలేము. హరిజన స్త్రీలమీద కూడా ఎన్నో బలాత్కారాలు జరిగాయి. కాని స్థానికంగా దర్యాప్తులు జరగడం, కేసులు పెట్టడం, శిక్షలు విధించబడడం జరిగింది గాని; ఇటువంటివాటి దర్యాప్తు ఎస్. పి. స్థాయికి మించిన స్థాయికలిగిన అధికారికి పోయినట్లు వినలేదు. హరిజనుల విషయమైతే మానభంగాలనేకాదు, అవమానంగా మాట్లాడినా చర్యలు తీసుకోడానికి ప్రత్యేకచట్టాలు వున్నాయి. ఈ చట్టాలక్రింద అర్జునరావుగారివంటి కలెక్టర్లు వెంటనే చర్యలుతీసుకొని, నేరస్తులను శిక్షింపచేయడమే కాక, బాధితులకు తగిన పరిహారం చెల్లింపచేసిన సౌకర్యాలుకూడా ఎన్నోవున్నాయి. కొత్తపాళెంవిషయంలో కూడా ఎస్. పి. న్యాయంచేయడనిభావిస్తే, దర్యాప్తుజరిపి తగిన చర్యలు గైకొనవలసిందిగా కలెక్టరు రాజాగారిని ప్రభుత్వం కోరివుండవచ్చు. ఆయనా కాదనుకుంటే డి. ఐ. జి. కి ఆ బాధ్యత అప్పగించి వుండవచ్చు. పేరు వాడు ఎవ్వరూకాదని, ఒక్కసారిగా ఈ సాధారణ నేరవిచారణకు

—తరువాత 7 వ పేజీలో

డాక్టరేట్



నెల్లూరు వేద సంస్కృత కళాశాల తెలుగు లెక్చరర్ శ్రీ కె. నరసింహారెడ్డికి శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. కవికోకిల దువ్వూరు రామిరెడ్డి కవిత్వంపై ఆయన సమర్పించిన పరిశోధనా వత్రానికి ఈ పి హెచ్ డి ఇచ్చారు.

నరసింహారెడ్డికి మా అభినందనలు.



శ్రీమతే రామానుజాయనమః

అన్నీయుడు, సన్మార్గయుడు, స్నేహశీలి అయిన

శ్రీమాన్ రెడ్డినేని రామచంద్రయ్యగారి

ఆకాల మరణం మాకు తీరని లోటు అయినది. వారి లోటు మా మిత్రబృందానికి ఎంతో దుఃఖమయ మయినది.

వారి ఆత్మకు పరమేశ, పరమేశ్వరుడు శాంతిని కలుగజేయమని ప్రార్థన.

రొంపిరియా గునుపాటి వేణుగోపాలు

మరియు మా రామచంద్రయ్య శ్రేయోభిలాషులు

ఖాళీ స్థలం అమ్మబడును

నెల్లూరు టౌన్ పొదలకూరు రోడ్డు హౌసింగ్‌బోర్డు కాలనీకి అతి దగ్గరలో పిండిమిల్లు వద్ద 120 అంకణములు స్థలంలో 1800 కొబ్బెను పెంచుటకు పిలగు రెండుషెడ్లు కాపురం వుండుటకు 6 అంకణముల రేకుల ఇల్లు బావి, కరెంటు, మోటారు 8 ప్రక్కలం కాంపౌండు గల స్థలం అమ్మబడును.

వివరములకు:

డా॥ గద్దం వేణుగోపాలరెడ్డి

లక్ష్మీనగర్, స్వామిదాస్ కాన్వెంట్ సమీపం

బాలాజీనగర్, నెల్లూరు.2

ఫోన్ నం. 8118 నందు సోమవారం మాత్రం సంప్రదించండి!

ప్రకటన

నెల్లూరు టవున్, ట్రంకురోడ్డులో నెల్లూరు కో.ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకికి ఎదురిగ్రేజీలో వున్న డోర్ నం. 16/282, పాత నం. 16/119 గల మిద్దె యింటి కొట్టును మా కక్షిదారు రైన వెంగపూడి హనుమంతరావు తన స్వంతపైకంతో కట్టుకొని, అందు శ్రీరామ ఆప్టికల్స్ అనుపేరుతో వ్యాపారము చేయుచూ బాడుగలు సక్రమముగా ఆ ఇంటి కామందులకు చెల్లించుచున్నారు. ఇట్లుండగా జూలై 1988లో సదరు ఇంటి కొట్టను మా కక్షిదారుడైన శ్రీ వెంగపూడి హనుమంతరావుకు విక్రయించుటకు శ్రీమతి ముత్తరాజు అన్నపూర్ణమ్మగారు, ఆమె కుమారుడు ముత్తరాజు సుబ్బారావులు అందరి సమక్షమున ఒప్పుకొని, ఏర్పాటు చేసుకొని, వారు మా కక్షిదారుడికి రిజిష్టరు విక్రయపత్రము వ్రాయించి సదరు ఆస్తిని విక్రయించుదివరకు మా కక్షిదారుడైన శ్రీ వెంగపూడి హనుమంతరావు ఏప్రిల్ 1988 నుండి రు. 700/-లు అడ్వాన్సుగా విక్రయపు రూపాయలు లెక్కన బాడుగ చెల్లించుచూ వుండవలయునని విక్రయ పత్రము వ్రాయించినవారు మా కక్షిదారుడు సదరు ఇంటి కొట్టను బాడుగకు తీసుకొనిన పుడు వారికి అడ్వాన్సుగా చెల్లించివున్న రు. 7600/-లు అడ్వాన్సులు ఏడువేలరూపాయలు విక్రయ పత్రములోకి చెల్లుపెట్టుకొనెదమని, మున్సిపల్ ప్రాప్ర్టీ టాక్సు కూడా మా కక్షిదారుడినే చెల్లించమని చెప్పి విక్రయిస్తారాద లేసికొని వారు శ్రీ అన్నపూర్ణమ్మగారు చనిపోయిన తర్వాత, ఆమె కుమారుడు సుబ్బారావు వగైరాలు సదరు ఆస్తిని ఇతరులకు ఆస్తితోపాటు అమ్మజూపుచున్నట్లు మా కక్షిదారుడికి తెలియుచున్నది. అట్టివారు ఇతరులకు అమ్మటకుగాని, కొనుటకుగానీ హక్కులేదు. అటువంటి ఏర్పాటు చేసుకొన్నయెడల చెల్లనేరవు. మా కక్షిదారుడు పైన చెప్పిన విక్రయ ఏర్పాటు ప్రకారం పరదు ఆస్తిని కొనుగోలు చేయుటకు సిద్ధముగా వున్నారు. విక్రయము చనిపేర అగునంతవరకు సదరు ఆస్తిలో బాడుగదారుగా మా కక్షిదారుడు వుండుటకు హక్కుకల్గివున్నారు. మా కక్షిదారుని హక్కులకు భంగము లేకుండా ఈ ప్రకటనద్వారా యావన్మందికి పై విషయములు తెలియజేయడమైనది.

-సర్వేపల్లి మల్లికార్జునశర్మ

అడ్వకేటు, నెల్లూరు

ఉత్తర క్రియలు



మా అభివృద్ధి కారకుడు

మా అన్నగారు

రెడ్డినేని రామచంద్రయ్యనాయుడు

(ఆర్ ఆర్ నాయుడు)

25-2-1989 తేది స్వర్గస్తులైనారు.

వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ

వారి కర్మక్రతువులు

11-3-89 తేది శనివారం నెల్లూరు

3/375, లక్ష్మీపురంలోని

మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

-ఆర్. చెంగయ్యనాయుడు

సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

[illegible] కోరతాహీలను [illegible] చేయాలని సంప్రదాయం. వెంకటేశ్వర రావులు జన్నిక [illegible] పార్టీ [illegible]లేరు. అవమానాలు, అవహేళనలు ఎదుర్కొన్నారు. [illegible] ఎప్పటికీ [illegible] తీరని ఎన్టీఆర్ పంతం పట్టినట్లున్నారు.

కె. ఇ. కృష్ణమూర్తి, జానారెడ్డి తదితర [illegible] గత రెండు మూడు రోజులుగా ఎమ్మెల్యేల రాక పోకలు [illegible]. [illegible] గురించి నిల్చుంది [illegible] [illegible] చెప్పలేకుంటేదు. ఇప్పుడు పార్టీని వదిలిపెట్టే వైఖరి [illegible] పదవుల కోసం తిరుగుబాటు చేశారన్న అపవాదు వస్తుంది కాబట్టి, పార్టీలో వుండే పోరాటం జరపాలన్న నిర్ణయానికి వీరు వచ్చినట్లు కన్పిస్తున్నది. లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరపడానికి [illegible] [illegible] వారా [illegible] జరపాలని [illegible] తెలుస్తోంది. అయితే అందుకవసరమైన [illegible].

పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వుండాలని స్పీకర్‌గారు చేసిన ప్రకటన ఎమ్మెల్యేలకు [illegible] బలం చేకూర్చింది. అనుకూల [illegible] వర్గాలంతో ప్రకటన [illegible]. [illegible] వచనాలను [illegible] ఆయన స్పష్టమైన వైఖరి ప్రదర్శించారు. *

నెల్లూరుముచ్చట్లు

(6వ పేజీ తరువాయి)

ఒక ఐ. జి. పి. నే పంపులానని ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారం [illegible] సి. పి. ఎం. వారి ప్రతిష్ఠ మేగ దా [illegible] పెట్టినా [illegible] పొందు ప్రయోజనం!

మరో విస్తారమైన విషయం. ఆ [illegible] గావించబడిన నేరస్తుడు [illegible] కోర్టులో కేసులకు [illegible] పెట్టుకుంటే, అతనికి జామీను ఇవ్వకపోవడని సి.పి.ఎం. వారు కోర్టువద్ద ఒక ప్రదర్శనం నిర్వహించారు. జామీను ఇవ్వడం ఇవ్వకపోవడం, [illegible] [illegible] ప్రదర్శనమేదు జరిగేట్లుంటే ఇక న్యాయ [illegible] ఎందుకు, న్యాయమూర్తులెందుకు, న్యాయ శాస్త్రం ఎందుకు? ఇది ప్రమాదకరమైన ధోరణి అని చెప్పక తప్పదు. ఈ మానభంగానికి సంబంధించి సి. పి. ఎం. వారు ఆందోళన చేశారు, అధికారుల దృష్టికి తెచ్చారు, కేసును మాఫీ చెయ్యడానికి వీలు లేకుండా ప్రజాభిప్రాయాన్ని సృష్టించారు. ఆ పార్టీ అంతటితో సరిపెట్టుకొనివుంటే దార్శనాయకంగా, సముచితంగా వుండి వుండేది.

ఇక ఆ మానభంగానికి సంబంధించిన తెలుస్తున్న కొన్ని వివరాలు:- మానభంగం జరిగింది ఫిబ్రవరి 9 తేది. జూబ్లీ హాస్పిటల్‌కు వైద్యపరీక్షకు తీసుకపోయింది 10 తేది సా. 4.30 ని. ఆస్పత్రి అసిస్టెంటు సివిల్‌సర్జన్ డాక్టర్ శ్రీమతి కామేశ్వరమ్మ మానభంగానికి గురియైన మస్తానమ్మ కన్నె పొర చెరగలేదని, అందువల్ల మానభంగం కాదని అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. కాని అది తుది అభిప్రాయం కాదని ఆస్పత్రి వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి. దానిమీద తిరుగా పెద్దాస్పత్రి అసిస్టెంటు సివిల్ సర్జన్ డాక్టర్ అంజలీబాయి చేత వైద్యపరీక్ష జరిపించబడింది ఫిబ్రవరి 20 తేది. ఆమె మొదటి డాక్టరు రిపోర్టుకు భిన్నమైన అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది. అదికూడా తుదిరిపోర్టు కాదంటారు. అసలు ఒక అసిస్టెంటు సివిల్‌సర్జన్ వెలిబుచ్చిన అభిప్రాయం సందేహాస్పదమైనదనుకున్నపుడు, అంతకంటే పైస్థాయి కలిగిన లేడీ డాక్టరుచేత పరీక్ష చేయించడమో, అసలు స్థానికంగా జరిపించడం సమ్మదగింది కాదనుకుంటే తిరుపతికి పంపడమో సబబు గాని, ఇక్కడే మరో అసిస్టెంటు సివిల్ సర్జన్‌చేత పరీక్ష జరిపించడం ఏపిసాంప్రదాయం? మొదటిపరీక్ష జరిగిన పదిరోజుల తర్వాత మళ్ళీ పరీక్ష జరిపించడం ఏమిటి?

బాధితురాలికి సంబంధించి మొదట పోలీసుకు మానభంగంగా రిపోర్టు చేయలేదని, సి. పి. ఎం. నాయకుడు శ్రీ రమయ్య ఎస్.పి.దృష్టికి తీసుకపోయినప్పుడు ఆయన ముందుగా రేప్ అని ఎందుకు చెప్పలేదని ప్రశ్నిస్తే, అవివాహిత కాబట్టి పెళ్ళి కాదనే భయంతో ఆ విధంగా రిపోర్టు చేయలేదని ఆమె బంధువులు చెప్పారని, అప్పుడు దాన్ని రేప్ కేసుగా రిపోర్టుజేసి, ముద్దాయిని అరెస్టుజేసి రిమాండుకు పంపినట్లు ఎస్. పి. శ్రీ పూర్ణచంద్రరావు చెపుతున్నారు. ఆ కేసు దర్యాప్తును కొత్త డి. ఎస్. పి. శ్రీ వేణుగోపాల్‌కు ప్రత్యేకంగా అప్పగించినట్లు కూడా వారు చెప్పారు.

ముద్దాయి [illegible] జామీనుమీద విడుదలైనాడట. కేసు దర్యాప్తుకు రూరల్ సి. ఐ. తో కలిసి డి. ఎస్. పి. ఈ రోజు (3 తేది) పొట్టేపాళెం పోయివుండినారు.

మునిసిపల్ రభస

కమీషనరు, కాంగ్రెస్ కౌన్సిలర్ల వివాదంపై 25 తేది సాయంత్రం నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పెద్ద రభస జరిగింది. తెలుగుదేశం కౌన్సిలరు శ్రీ శ్రీధర కృష్ణారెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్లను అభిశంసించాలంటూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు. దానిపై ఇరుపక్షాలవారూ పెద్దగా అరుచుకున్నారు. తరువాత, కమీషనర్‌కు మధ్య [illegible] సమక్షంలో రాజీ జరిగిన తర్వాత, ఆ సభ్యులను క్షమించడం [illegible] అని కాంగ్రెస్ [illegible]. గంట సేపు గొంతెత్తి [illegible] అరుపులతో రభస సృష్టించి, చివర్న ఆ తీర్మానం ఉపసంహరించుకున్నారు.

కౌన్సిలర్లను అభిశంసించడమనే పద్ధతి ఎప్పుడూ ఎక్కడాలేదు. మునిసిపల్ హల్లో [illegible] అవకాశం వుండదనుకోము. రచ్చ పెట్టుకోవడానికి, రెచ్చగొట్టడానికి తప్ప, ఈ తీర్మానంవల్ల ఎవరికేమి ఒరుగుతుంది? అధ్వాన్నపు పరిపాలనవల్ల మునిసిపాలిటీ పేరుచెప్తే ముక్కున వేలు వేసికుని [illegible] న్నారు పౌరులు - ముందు ఆ [illegible] పెట్టండి!

నీటిమట్టం

సోమశిల	5.8 టి. ఎం. సి.
కనిగిరి రిజర్వాయరు	17.0 అ.
సర్వేపల్లి రిజర్వాయరు	4.9 అ.
నెల్లూరు చెరువు	18.0 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు (పాతవి) పుట్టి	2800.00
„ (క్రొత్తవి)	1725.00
బి. ఆర్. 30 (పాతవి)	2600.00
„ (కొత్తవి)	1725.00
సున్నాలు	2800.00
మొలగొలుకు బియ్యం (70 కి)	840.00
బంగారు సవర (8 గ్రా.)	2440.00
వెండి 10 గ్రా.	69.00

నెల్లూరుజిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంస్థ
నెం. 202/ఎ/85 26.2.89 తేది

నోటిఫికేషన్

ఈ క్రింద తెలుపబడిన స్క్రాప్ ఐటమ్స్ వున్నది వున్నట్లే ప్రాతిపదికపై అమ్మబడును. వివరములకు నెల్లూరు డైరీ మేనేజరు గారిని సంప్రదించవలెను.

1) పాలిథిన్ ఫిల్మ్ సుమారు 2.5 టన్నులు 2) ఎ. ఎ. క్యాన్లు 185 నూరలు ఒక గోడౌను 3) పగిలిన క్రేట్లు-100 సుమారు 4) అల్యూమినియం టిన్ డబ్బాలు సుమారు 100 5) చెక్క పెట్టెలు సుమారు ఒక లారీలోడు 6) బొగ్గు బూడిద 50 టన్నులు సుమారు

కావున కొనదలచినవారు ఒక్కొక్క స్క్రాపు ఐటమ్‌కు విడిగా ధరావత్తు క్రింద రు. 1000/- గుర్తింపబడిన బ్యాంకు పే ఆర్డరుద్వారా జనరల్ మేనేజరు N.D.C.M.P.U. Ltd నెల్లూరు వారి పేరిట పొంది సీల్డు కొటేషనుతో జతపరచి 9-3-89 తేది 2 గం॥ లోగా యివ్వవలెను. ధరావత్తులేని కొటేషనులు చెల్లవు. కొటేషనులు అదేరోజు సాయంకాలము 4 గం॥కు కొటేషను దారుల సమక్షమున కమిటీవారిచే తెరువబడును. కొటేషను పొందినవారు టాక్సులతో కలిపి సొమ్ము చెల్లించిన పిదపనే స్క్రాప్ ఐటమ్స్ తరలించవలెను. కొటేషన్లు పొడిగించుటకు, ఆపివేయుటకు ఈ క్రింది సంతకందారునికి పూర్తి హక్కులు గలవు.

-జనరల్ మేనేజరు

• ఉత్తరక్రియలు •



జననం : 18-7-1936 మరణం : 25-2-89

గణపం రాఘవరెడ్డిగారు

వింజమూరు.

25-2-89 తేది హఠాత్తుగా స్వర్గస్తులైనారు

వారి ఉత్తర క్రియలు

9-3-89 తేది గురువారం పెద్దకర్మ

వింజమూరులోని మా స్వగృహమున జరుగును

కావున తెలుపడమైనది

గణపం విజయభాస్కర రెడ్డి-కుమారుడు

గణపం రావమ్మ-భార్య

ఐయ్యపురెడ్డి చెన్నారెడ్డి, వెంకటరమణమ్మ అక్క, బావ మరియు తమ్ముళ్లు, చెల్లెళ్లు, బావలు, అల్లుళ్లు, కుమార్తెలు, మనుమలు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్ సి.ఎ.ఎం. హైస్కూల్ ఎదురుగా, 48 అం॥ పాతకట్టుబడి ఇల్లు, 20 అం॥ స్థలం, వెంటనే అమ్మబడును. ట్యుటోరియల్ కాలేజీకి ఉపయోగపడును. వివరాలకు:

B.T.S.A. ఖాదర్, టైలర్

సి.ఎ.ఎం. హైస్కూల్ ఎదురుగా-నెల్లూరు

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మధ్వపతివారివీధి అర్మబ్రెక్ కళ్యాణనిలయం ప్రక్కన డోర్ నం. 16/155 గల ఇల్లు అమ్మబడును.

వివరములకు :

నందనవనం సుబ్బారావు


ప్లీడరు గుమాస్తా

ఆర్.టి.సి. బస్టాండు వద్ద

కోదండ నగర్, నెల్లూరు-8.

రూ॥ 450/-కే గ్యాస్ స్టౌ

మీరు మెచ్చే అన్ని రకములైన గ్యాస్ స్టౌలు మావద్ద నరసమైన ధరలకు లభించును



ప్రభుత్వ ఉత్తరువు:

కొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొనునపుడు వినియోగదారులు గ్యాస్ స్టౌను విధిగా గ్యాస్ డీలర్లవద్దనే కొనవసరంలేదు. వారి యిష్టం వచ్చినచోట వారికిష్టమైన స్టౌను ఐ. ఎస్. ఐ. మార్కు వుంటే దాన్ని ఖరీదు చేసుకోవచ్చు.

రెడ్డి&రెడ్డి

[illegible] రోడ్డు, నెల్లూరు ఫోన్ 3568

అభ్యంతరంలేదు



చిరంజీవి ప్రసూనకు

నీవు వెళ్ళినతర్వాత వ్రాసిన వుత్తరం చేరింది. నీవు క్షేమంగా వున్నందుకు సంతోషం. నిమ్మల్నిద్దర్నీ సంతోషంగా స్వీకరిస్తాము. మాకేమాత్రము అభ్యంతరం లేదు. మీరిద్దరూ వెంటనే మావద్దకు రావలసిందిగా కోరుతున్నాము.

మీ అమ్మ, నాన్న

మామండూరు మునికృష్ణయ్య

శ్యామల-కాళహస్తి

C/o టి. చంద్రశేఖర్

హైపిస్ట్ జిల్లాపంచాయితీ ఆఫీసు-నెల్లూరు

WANTED

A Clerk Knowing Type writing. Contac[t]

Moorthy Engineerin[g]

Subedarpet Road

Nellore-1.

హెచ్చరిక

నెల్లూరు టవున్ గ్రిద్దలూరు వా[రి] కుటుంబమునకు సంబంధించిన ఈ క్రి[ంది] షెడ్యూలు దాఖలా భూములలో [illegible] 1972వ సం॥ లగాయతు కవులుదారుడు[గా] వుంటూవుండి, సుమారు 9 సం॥ క్రి[తం] పదరు భూములలో సమిష్టిన సగభాగము గ్రిద్దలూరు లక్ష్మీనరసింహము గ్రిద్దలూ[రు] కృష్ణమూర్తి అనువార్ల వద్ద కొనుగో[లు] చేసివున్నాను. మిగిలిన సమిష్టిన సగభాగ[ము]ను గ్రిద్దలూరు దాదారసువారా[...] గ్రిద్దలూరు ఆనంద రమణరావు [...] వారం వద్ద కవులుకు తీసికొని వా[...] మక్తాలు చెల్లించుచున్నాను. ఈ కవులు[కు] వున్న భూములకు సంబంధించి నెల్లూ[రు] డిస్ట్రిక్టు మునసబుకోర్టులో Q. S. No 1316/88 దున నామర్ధ్య, స్వంతదారు[ల] మధ్య వ్యవహారము జరుగుచున్న[ది]. సదరు భూములను పైవారలు నాకు తెలి[య]కుండా ఇందులకు విక్రయించుటకు ప్రయ[...] త్నించుచున్నట్లు తెలియుచున్నది. అట్లు విక్రయించుటకు గాని, అన్యాక్రాంతము చేయుటకు గాని వారలకు హక్కులేదు. అట్లా ఎవరైన వారల వద్ద కొన్నయెడల ఆ విక్రయం చెల్లదని ఇందుమూలకముగా హెచ్చరించుచున్నాను. షెడ్యూలు నెల్లూరు జిల్లా, తోటపల్లి గూడూరు మండలము వరిగొండ గ్రామంలోనిమాగాణి భూముల వివరం.

ప. నం.	స. నం.	పూర్తి విస్తీర్ణం	అమ్మదగ విస్తీర్ణం
58	955	3.06	2.84
	960	3.48	2.24
	984.ఎ	1.42	1.42
331	984.బి	1.80	1.00
	949.1	4.48	4.43
259	949.2	4.60	0.06
			12.81

ఎన్నపురెడ్డి రామిరెడ్డి

రావు [illegible]

వరి విత్తనం

సం. 6600 రకం వరి విత్తనం మంచిదిగా వద్ద వున్నది. కావలసినవారు సంప్రదించగలరు

చేగొద్ది సోమశేఖరరెడ్డి
పాకమనూర్లు
(బుగ్గరెడ్డిపాళెం మండలం)

ప్రకటన

వెల్లూరు జిల్లా, పూతలపట్టు తాలూకాలో కీరక పూతలపట్టు గ్రామం మరియు ప్రక్కనవున్న గ్రామాలలో పట్టా నం. 4 దాఖలా సర్వే నం. 77-1 పూరా 2 ఎకరాలు యు 2-04 డ్లు, సర్వే నం. 78-2 యు 2.80 డ్లు, సర్వే నం. 78-4 యు 0.13 డ్లు మొత్తం యు 5.85 డ్లు పూలమూడి, పూతలపట్టు, రామయ్య వీటిలో కావుకుంటారాలు, రెడ్డిపాడు మునస్వామి మొదలియార్‌గారు వార్ష వెడ్డిపాడు కార్యాలయమ్మగారివద్ద 16-7-1975 తేదీన కొనుగోలు చేసుకొని, పట్టాదారు స్థానమునుపొందడం జరిగింది. నేటి వ్యవసాయం చేసుకొనుచున్నాను. 1986 ఫసలీ లగాయతు గవర్నమెంటువారి శిస్తులు వగైరాలు చెల్లించుకొనుచున్నాను, పూర్తి హక్కుదారుతో అనుభవించుకొనుచున్నాను. పరుడు ఈ-86 పెంట్లు అనారోగ్యంగా అయిపోయి యిరుగడం వలన అయిపోయిన పూలు చూసి వా స్వాధీనానుభవములో గలదు.

ఈ భూములో రెడ్డిపాడు భాగస్థుల్కి గారికిగాని, వారి వారసులుకుగాని యేవిధి సంబంధములేదు. పరుడు భూములను ఎవరైనా ఇతరులు వద్ద విక్రయించుకొనినయెడల, అట్టి విక్రయములను రెద్దుచేయడమని ఈ ప్రకటనద్వారా యావన్మందికి తెలియ జేయుచున్నాను.

ఎం. చెంగమ్మ
W/o. అర్కుగుంరెడ్డి
రాజాపాళెం గ్రామం
గుమ్మిడిపూడి పోస్టు కాలాత
చెంగల్పట్టు జిల్లా (T.N)

కడప జిల్లా జడ్జిగారి కోర్టులో

O. P. No. 523/88
(In the matter minor P. Suneel Kumar S/o. P. S. Chndra Mohan Aged 14 Years)
పి. మునెమ్మ పురపి సరస్వతమ్మ
w/o. P. S. రంద్రమోహన్
డోర్ నం. 12/249
సుమపువ్వపేరి, కడప .పిటిషనరు

Vs.

ఏది .రెస్పాండెంట్లు

మైనరు అయిన పి. సునీల్‌కుమార్ యొక్క క్రింది తన అన్నకి అమ్ములకు గాను గార్డియన్‌కొరి పిటిషన్ రాజాలు చేయబడినది. ఎవరైనా అభ్యంతరములు వున్న యడల మైకోర్టులో 8-4-89 వ తేది తెలియపరుచుట. లేనంటల పరోక్షముగా పిర్మానించబడు.

Schedule: The house bearing Door No. 12/239-c situate with in Cuddapah Municipal Limits.

East: Jangam Sivaiah and other's houses, West: House of Jangam Lingamurthy and others North: Sandhu Rastha, South: Veedhi Rastha.

.పి. ఓ. బ్రహ్మయ్య
పిటిషను యొక్క అడ్వకేట

కొత్తపల్లి సద్దాలు

రామారావు సినిమా

రామారావు సినిమాలన్నిట పాటలే
ఆయనకొరిచ్చినవి ఆయనకే
తమకుతామెచ్చుకోవడమెందుకని మద్దేపు
సినిమాల్లో రాసుకోలేదని!

తుమ్మగుంట అయ్యప్ప

సీతిపత్తనమే రిందమ్మ పర్యాస్థా
ఇంకో అమ్మకూడా వరకిందుకు
పట్టుగొమ్మ కొమ్మ పాతబంగారమ్మ
తుమ్మగుంట యాగ తొట్టకొత్తా!

రణపంబు రోళ్ల బ్రహ్మోత్సవాంబుల
రిందుంబు పెద్దమేకులు
అదరాబిరాయ్య అయ్యప్పస్వామిని
మూరిందు మంత్రి సుంధమండి!

కవెంబు

అతిగొదిమ్మరేయు ఆడింది ఆటైంది
ఎక్కడుంటో వీరేమి చూడకుండు
జానపదంబు కలిసిపోయింది
బేగ్నపాయ పళ్ళకిమ్మిది!

ఎహ్మాబా

ఎబిలిప్పటోస్తె ఎహ్మాబా రాజీవ!
అబ్రతిష్ట ఎంత అవమానము!
పొయిపదాన్ని గుర్చి ప్రొద్దస్తమానమ్ము
తోరందు పోనిపాడుపీరు!

పేయసుంతోది చేదుగుస్తుంది
యీరదంతకోసే చేసుకుంది
మంచిలేదురోదు మ్యాదగమనీదు
క్రౌంకోడి, నగ్నసర్పము రుది!

సింహపురి

(4వ పేజీ కొరవ)

అరికాళ్లు అప్పుడప్పుడూ అరిస్మిరతిలిపోయిన ఇటువంటి ప్రమాదకర పరిణామాలు నివారించడం అవసరం.

వి. టె. పి. ధర్నా

నెల్లూరు జిల్లాను పరిశ్రమలపరంగా ప్రగతిపథంలో నిలబెట్టాలని వి. టె. పి. కార్మికులు 28 వ తేదీ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రుదయం ఎనిమిది గంటలనుంచి సాయంకాలం ఐదు గంటలవరకు వ్యవసాయానికి విద్యుత్‌కోత విధించకుండా సరఫరాచేయాలని, కావల్లో లోడ్షెడ్డింగ్ కార్యక్రమాలను ఎత్తి వేయాలని, జిల్లాలో కరువుసహాయ కార్యక్రమాలను నిధులు మెంజరు చెయ్యాలని, ఒలవంతంగా రుదాలు, గ్రుప్ పనులు చేయడాన్ని ఆపాలని ప్రభుత్వాన్ని అర్థించిస్తున్నది.

ఇంటిపన్ను పెంపుకు నిరసనగా ప్రదర్శన

నెల్లూరు మున్సిపాలిటీలో ఇంటిపన్ను లను ఏకరీతిగా పెంచడంకుకు నిరసనగా సింహపురి ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు 28 వ తేదీ సాయంత్రం బొలో ప్రదర్శనలు జరిపారు. డాక్టర్ మరు సూదనశాస్త్రి, శ్రీ అరిగేలాయి, శ్రీ అనంత రామయ్య లు ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.

అఖిల భారత్ పోస్టల్ కాల్చివేత

ప్రభాతసంధ్ర విద్యార్థిసంఘానికి చెందిన సుమారు 30 మంది విద్యార్థులు శ్రీలంక అధ్యక్షులరంగయూపే అఖిల సినిమా వార్ పోస్టర్లను చదివం వి. ఆర్. కాలేజి సెంటర్ లో తగులబెట్టారు. బాలాలు అర్థంచేసుకోవడంకోసం అఖిల సినిమాలను ప్రదర్శించే ప్రతి అదనపరపరవర్తని, యవరి యవకులను అప్పరాని వయసులోనుకు అడ్డుకుంటూ ఉత్పత్తిచేయవద్దని ప్రభాతసంధ్ర విద్యార్థి సంఘ జిల్లా కార్యదర్శి శ్రీ వి. వారాబాబుత్తి సినిమాల్లో యుద్ధమును ఎదిరించారు. ఇటువంటి సినిమాలు, అశ్లీలపోస్టర్లను ప్రదర్శించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇసుకరథ తగ్గించాలి

గృహనిర్మాణంలో ప్రధానపాత్రపోషిస్తున్న ఇసుకకొరత గురించి బాధ్యతాయుతంగా వుండేది. దానిని రేవు ఎద 60 నుంచి ఇసుక బాధ్యతల్లేక 10 రూపాయలకు పెంచారు. పరం విజ్ఞాపన 10 తేదినుంచి ఒకేసారి 25 రూపాయలకు పెంచేశారు. ఇలా ఆకస్మాత్తుగా ఇసుకరథ పెంచడం వెనుక కాంట్రాక్టర్ల అరిపారుల లాబీయింపుంది ప్రభుత్వానికి చెల్లించవలసిన టాక్సులుకూడా సక్రమంగా చెల్లించకుండా, బిల్లులు ఇవ్వకుండా ఇసుకను రప్పించడంవల్లనే కాంట్రాక్టర్లు అమ్ముకుంటున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. పెంచిన ఇసుకరేటును తగ్గించి, గతంలోవుండిన రేటుకు ఇసుకను సరఫరాచేయాలని, రేటును నిర్ణయించే టప్పుడు ట్రాన్స్పోర్టు, పెదుబండ్ల యజమానులతో సంప్రదించాలని, ప్రజలిప్పుడు వేబిల్లు యివ్వాలని నెల్లూరుజిల్లా ట్రాన్స్పోర్టు యజమానులు సంఘానికి విజ్ఞప్తిచేశారు.

నూతన కార్యవర్గం

తెలుగు విద్యార్థి నెల్లూరుజిల్లా కమిటి అధ్యక్షుడుగా శ్రీ వి. భాస్కర్, ఉపాధ్యక్షుడుగా శ్రీరామమూర్తిరెడ్డి, కార్యదర్శిగా శ్రీ నరేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ మురళి, శ్రీ వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శ్రీ ఎస్. కె. ఇబ్రహీం ఎంపికైనారని తెలుగు విద్యార్థి అడ్వాక్ కమిటి సభ్యుడు శ్రీ వై. సుబ్రహ్మణ్యం తెలియజేస్తున్నారు.

నవోదయ యూత్ అసోసియేషన్

ప్రజాసమస్యల పరిష్కారంకోసం నవోదయ యూత్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సేవాసంస్థను స్థాపించామని, రమ సంస్థకు ఏ రాజకీయ పార్టీతోను ప్రమేయంలేదని ఈ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. భాషా తెలియజేస్తున్నారు. ఇందులోభాగంగా ఈ వేసవిలో నవాబ్‌పేట సెంటర్‌లో చలివేంద్రము మరియు నిర్వహిస్తారట. నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎస్. కె భాషా, గౌరవ అధ్యక్షులుగా పి. చంటిబాబు, కన్వీనర్‌గా పి. నరసింహులు, ఉపాధ్యక్షులుగా ఎస్. కె. వలీబాషా, ప్రధాన కార్యదర్శిగా వి. శేషయ్య, కోశాధికారిగా ఎం. డి. కరీం ఎంపికైనారట.

హెడ్గేవార్ శతజయంతి

డాక్టర్ హెడ్గేవార్ శతజయంతి ఉత్సవాలు 28 వ తేదీ సాయంత్రం కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆవరణలో ఘనంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తలు సుమారు అయిదువేల మందికిపైగా పాల్గొన్నారు. డాక్టర్ సుబ్రహ్మణ్యశాస్త్రి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం గురించి వివరించారు. రమ్మిక భారత సంఘ ప్రచారక్ శ్రీ సూర్యనారాయణరావు ఆర్. ఎస్.ఎస్. విస్తారం డాక్టర్ హెడ్గేవార్ వివిధ విశేషాలను, వారు సమాజానికి చేసిన సేవను గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వై. వరయ్య, శ్రీ రమ్మి రెడ్డి వేణుగోపాలరెడ్డి, శ్రీ రిటి మురళి ప్రభృతులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణసభ

సాహిత్యపరిషత్ యూనివర్సిటీలో 16 వ తేదీ సాయంత్రం శ్రీ పతి బొత్తె పద్మావతమ్మ మహిళా గ్రంథాలయంలో "శ్రీకృష్ణశతకము" గ్రంథావిష్కరణ సభజరిగింది. సభను స్వాగతించి శ్రీమద్దాని చుక్కిరాఘవరావుఆవిష్కరించారు. శ్రీదుగ్గిశెట్టి వేంకటసుబ్బయ్య, డాక్టర్ ఎ. వేమశర్మ సాయిరచించిన శ్రీకృష్ణశతకాన్ని ఆవిష్కరించారు. ఇందుకూరుపేట శ్రీకృష్ణసుందర నిర్మాతలు శ్రీ వెంకటనారాయణరావు, శ్రీ పుడిపోర్తిరామారావు గ్రంథకర్త శ్రీ కమలాకర సాయిని సత్కరించారు. శ్రీ కమలాకరసాయి, శ్రీ దుగ్గిశెట్టి వేంకట రమణయ్య రచిరచలు ఘర్షించగించారు.

చైతన్య యువత ప్రదర్శన

పేరవానిపిల్లపాళెంలో ధ్వంసాలని, ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై రగిసరచర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇటివం చైతన్య యువత నాయకత్వంలో బ్యాలో ప్రదర్శన జరిగింది. సుమారు రెండువేల మందికిపైగా పాల్గొన్న ఈ ప్రదర్శనలో అధికసంఖ్యలో మహిళలుకూడావున్నారు.

పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

(1988 సెప్టెంబరు) వి. సి. వర్ధంతిని పునర్వర్ధంరించారు. దేవీప్రార్థనంగా జరిపారు. ఫలితం బదుసెలల్లోనే కనపడింది. అశలు వదలుకున్న మంత్రిత్వం వెతుక్కుంటూ వారింటికే వచ్చింది. రామనారాయణరెడ్డి అమాత్యశేఖరుడయ్యారు!

దీన్నిబట్టి గిలి నిజమైనప్పగారూ దాని మీద వారికి గురి నిర్వహిస్తేగారూ ఇది నిర్ధారిస్తుంది. నిజానికి ఇది ఆ మహాత్ముడి ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తుందని వారిని కమ్మిలతరం బ్రహ్మరథం పట్టడమే కాకుండా ఆ ప్రభుత్వం మొట్ట రాష్ట్రాలయిన ఇరిగేషన్ మంత్రి అయిదారేళ్ళ పొట్టమాత్ర ఆట్టే వుండరు; ఏ. సి. వి. గ్రహం పరిపూర్ణంగా వ్యవస్థాపకమైపోయింది; రంపాలతో వున్న ఎద్దీ రామారావుగారి కలలో కొట్ట పర్చినట్లు అక్కడ వినిపించింది. ఇది ఏం ఎక్సరుసైజో మరి! మంత్రిత్వం అయిన తరువాత, అయినదయ అదే తారి అభిప్రాయానికి సంకేతాలు ఇవ్వడం! మంత్రిత్వం వదులుకోవలసిన అయినా ఇది ఏ. సి. వర్ధంతి విషయంలో ఇలాగే ఉండడం! భవిష్యత్తు సంగతి ఎట్లున్నా రెండవ అభిప్రాయం, రెండవ మాట లేకుండా, ఈ పదిమాసాలు రామరథాన్ని నిరాటంకంగా సాగుతుంది!

మూడు పిల్లాసాలుకూడా ఒక్కొసారి ఈ విధంగా నిజమవుతుంటాయి. అందుల్లనే అని దీర్ఘజీవులుగా వుంటున్నాయి!

N>12

సందేహం

మహాశివరాత్రి

6 వ తేదీ సోమవారం మహాశివరాత్రి


మార్చి తిథులు

మామూలు

4 శని పాడ్యమి ఉ. 7.36 గం. వ.
రదుపాత ద్వాదశి పూర్తి
5 ఆది త్రయోదశి రా. 4.46 గం. వ.
6 సోమ చతుర్దశి రా. 2.40 గం. వ.
7 మంగళ అమావాస్య రా. 12.20 గం. వ.
ఫాల్గుణమాసం
8 బుధ పాడ్యమి రా. 9.64 గం. వ.
9 గురు విదియ రా. 7.30 గం. వ.
10 శుక్ర తదియ సా. 5.08 గం. వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

• శ్రద్ధాంజలి •



మా ఆత్మీయుడు, మార్గదర్శి

గణపం రాఘవరెడ్డిగారు

అకస్మాత్తుగా మమ్ము దుఃఖసాగరమున ముంచి దివికేగినారు. వారి ఆత్మకు చిరశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

శ్రీనివాసమహల్
శ్రీనివాస సీమ్ ఆయిల్ మిల్
శ్రీనివాస రైస్‌మిల్
నిజమూరు.

ప్రమాదాల్లో సినీజీవులు

కొత్త సంవత్సరం ఆరంభం చిత్ర పరిశ్రమలో అంతా అశుభకరంగానే. "శివ లోక" షూటింగ్ సందర్భంలో శిక్షణ పొందిన వ్యక్తులు గాయాలతో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. సమయానికి సిద్ధంగా డా. రాజేంద్ర ప్రసాద్ అకస్మాత్తుగా దూసుకు వస్తున్న కారును ఆపి రక్షించకపోతే, ఆ పెగని పరిస్థితి ఏమయ్యేదో!

జూనియర్ ఆర్టిస్టులను తీసుకెళ్ళే కరకట్ట బస్సు ప్రమాదానికి గురైంది, పెద్దలకు గాయాలతో బయటపడేసరికి దాపురించి బస్సు కొట్టుకుపోయి ఉన్నట్లుంది.

"అమ్మమాట బంగారుబాట" షూటింగ్ సమయంలో 15 అడుగుల ఎత్తుకు లేచిన సూపర్ కారు. క్రేన్ పట్టు తప్పడంతో అకస్మాత్తుగా నేలకూలింది. అప్పుడు కారులోవున్న రాజేంద్రప్రసాద్, సూరజ్ ప్రసాద్‌లు అపస్మారకస్థితిలో విజయా హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. చికిత్సానంతరం రాజేంద్రప్రసాద్ కోలుకోగలిగారే కాని, సూరజ్ ప్రసాద్ కత్తి చికిత్స జరిగినా ఇంకా లేచి నడిచే స్థితిలో లేరు. కనీసం నెలరోజులపాటైనా కదలక మెదలక విశ్రాంతి తీసుకోవాలని సర్జన్లు సలహా ఇచ్చారు. ఇందువల్ల సూరజ్ ప్రసాద్‌తో చిత్రాలు తీస్తున్న పలువురు నిర్మాతలు ఇరకాటంలో పడ్డారు.

"దివ్యసుల్తాన్" టి. వి. సీరియల్ షూటింగులో బాబిసింగ్ ప్రేముకొన్నట్లు మైసూరు ప్రీమియర్ స్టూడియో అగ్నికి ఆహుతికాగా యూనిట్ సభ్యులు 49మంది అక్కడికక్కడే అసువులు బాశారు.

సాంకేతికాల శిక్షణ పొందిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫిలిమ్ ఇన్స్టిట్యూట్ ప్రమాదకరమైన స్టంటుల ప్రమాదానికి, ఫిలిమ్ ఇన్స్టిట్యూట్ ఆగడీలు, ఇది ఇదివరకు జరిగిన ప్రమాదానికి లోనయ్యారు.

నాగార్జున నటించే చిత్రం "శివ"

చిత్రానికి ఏదో ఒక టైటిల్ ఉండాలి.

మద్రాసు సినిమా వార్తలు

ఆకర్షణీయమైన పేరు పెట్టడానికి ఆలోచించాలి. అందుకు వ్యవధి ఉండదు. అందుకే చాలా చిత్రాల పేర్లు కూడా ఇలా తగలబడుతున్నాయి. అన్నపూర్ణ స్టూడియోస్ అండ్ ఎ. ఎస్. ఎన్. క్రియేషన్స్‌వారి చిత్రంపేరు "శివ". ఇందులో నాగార్జున, అమల, మురళీమోహన్, రఘువరన్, శుభలేఖ సుధాకర్, ప్రియ, జేబీ విజయ నటిస్తున్నారు. సంగీతం: ఇళయరాజా. కెమెరా: ఎస్. గోపాల్‌రెడ్డి. నిర్మాతలు: వెంకట్ అక్కినేని, సురేంద్ర యార్లగడ్డ. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్‌గోపాల్ వర్మ. ఈ చిత్రం పూర్తిగా హైదరాబాద్‌లోనే తయారవుతుంది. జూన్ 20 కి మొత్తం షూటింగు పూర్తవుతుంది.

విజయనిర్మల చిత్రం పేరు మార్పు

దర్శకురాలిగా, నటిగా ఆమెకు గొప్ప ఫాలోయింగ్ ఉండనుకుంటుంది విజయనిర్మల. అందుకే ఒక చిత్రం వెనుక మరొక చిత్రంతీసి దేశంమీదికి వదులుతూంటుంది. లాభాలమాట దేవుడెరుగు. రమేష్, కృష్ణ, నరేష్‌లతో తీస్తున్న చిత్రానికి "కంటే చేసు మేస్త్రీ" అని మొదట పేరు పెట్టింది. ఆ తర్వాత "సాహసమే నా ఊపిరి" గా మార్చేసింది. ముందు ఒక టైటిల్ పెట్టి, తర్వాత దాన్ని మార్చి మరొకటి పెట్టడం ఇటీవలకొందరికి మామూలైపోయింది. దీని వల్ల జరిగేదేమిటో వాళ్ళకే తెలియాలి.

రావు గోపాలరావు చిత్రం "లారీ డ్రైవర్"లో బాలకృష్ణ

జె. బి. ఆర్ట్సువారి "లారీ డ్రైవర్" చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, శరత్‌బాబు, రావుగోపాలరావు, శారద, చరణ్‌రాజ్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, సుధాకర్‌తోపాటు ఒక కొత్త హీరోయిన్ వుంటుంది. సంగీతం: బప్పీలహరి, దర్శకత్వం: బి. గోపాల్; నిర్మాత: జయరామారావు. సమర్పణ: రావుగోపాలరావు.

★

రాజస్థాన్ ఎడారిలో నెల్లూరీయుల చిత్రం షూటింగ్

భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ పతాకంలో నెల్లూరీయులు పి. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పి. ఆర్. ప్రసాద్‌లు నిర్మించే 'గీతాంజలి' చిత్రంలో నాగార్జున, గిరిజ, విజయచందర్, వేలు, పి. ఎల్. నారాయణ, ప్రదీప్‌శక్తి, విజయకుమార్, షావుకారు జానకి, సుమిత్ర, డబ్బింగ్ జానకి నటిస్తున్నారు. సంగీతం: ఇళయరాజా, కెమెరా: శ్రీరాం, సమర్పణ: పి. ఎల్. వరసారెడ్డి సుహాసిని భర్త మణిరత్నం ఈ చిత్ర దర్శకుడు. ఈయన "మౌనరాగం, నాయకుడు, ఘర్షణ" చిత్రాల దర్శకుడుగా తెలుగు ప్రేక్షకులకు పరిచితుడే. ఈ చిత్రానికి ఇటీవలం రాజస్థాన్ ఎడారిలో షూటింగ్ జరిపారు.

నాగార్జునతో నెల్లూరీయుల చిత్రం 'విక్కీదాదా'

నాగార్జున నటిస్తున్న రాజ తొలిసారిగా నటిస్తున్న చిత్రం "విక్కీదాదా". దీనిని ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో గి. శ్రీప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. జూహి చావ్లా అనే హిందీతార మరో నాయిక. గొల్లపూడి మారుతీరావు, కన్నడ ప్రభాకర్, రంగనాథ్, సత్యనారాయణ, సుధాకర్, ప్రసాద్‌బాబు, బ్రహ్మానందం, వినోద్, శ్రీవిద్య, వరలక్ష్మి ఇతరపాత్రధారులు. కథ: యండమూరి వీరేంద్రనాథ్. స్క్రీన్‌ప్లే: పరుచూరి బ్రదర్స్. మాటలు గణేశ్‌పాత్రో. సంగీతం: రాజ్ కోటి. కెమెరా: సుధాకరరెడ్డి.

నెల్లూరీయుల చిత్రం "చక్రవ్యూహం"లో సుమన్

రాజేష సినీకంబైన్స్ పతాకంలో కె. కృష్ణారెడ్డి నిర్మించే "చక్రవ్యూహం" చిత్రం మార్చి నెలాఖరునగాని, ఏప్రెల్ మొదటివారంలోగాని విడుదల అవుతుంది. ఇందులో సుమన్, అర్చన, గౌతమి, జె. వి. సోమయాజులు, రాళ్ళపల్లి, జె. కె. శర్మ, ప్రదీప్‌శక్తి, కిట్టి, పి. జె. శర్మ, మల్లాది నటిస్తున్నారు! సంభాషణలు: తనికెళ్ల భరణి. సంగీతం: ఇళయరాజా. కథ స్క్రీన్‌ప్లే, కెమెరా, ఎడిటింగ్, డైరెక్షన్ బాలుమహేంద్ర. సమర్పణ కె. సుబ్బారెడ్డి. వీరి తదుపరిచిత్రంలోకూడా సుమన్ హీరో.

★


దాసరి సృష్టిలో రావణబంటు

"పిరికివాళ్ళల్లో ఎక్కువమంది రావణాసురులే కదా! వీరికి బంటు అంటూ ఒకడుంటే, తన యజమాని కోసం ప్రాణాలైనా అర్పిస్తాడు. లేదా ఎదుటివారి ప్రాణాలైనా తీయవచ్చు. [illegible] అటువంటి బంటు తిరగబడడం కూడా సహజమేకదా!" అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించే శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ "రావణబంటు" లో మోహన్‌బాబు బంటు, సూరజ్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావులు రావణాసురులు. వాణీవిశ్వనాథ్, రమ్యకృష్ణ హీరోయిన్లు. ఇంకా కళ్యాణ చక్రవర్తి, జగ్గయ్య, సత్యనారాయణ, చరణ్‌రాజ్, గణేష్, వేలు, బ్రహ్మానందం, [illegible], నిర్మలమ్మ ఇతర పాత్రధారులు. సంగీతం: కె. వి. మహదేవన్.

"మనవూరి పాండవులు" మళ్లీ వచ్చారు

బాపు-రమణలు జూలైలో ప్రారంభించే "మనవూరి పాండవులు మళ్ళీ వచ్చారు" చిత్రంలో కృష్ణంరాజు హీరో. ఇది అక్టోబరులో విడుదలవుతుంది.

★



ఈసీ కలర్ టీ. వి

రిబ్బను పూర్తి వివరాలకు మమ్ము తుంది గనుక

★

సేల్స్ అండ్ సర్వీస్ డీలర్

గాయత్రి ఎలక్ట్రానిక్స్

16/1080, ట్రంక్‌రోడ్

ఇండియన్ బ్యాంకు ఎదురుగా

నెల్లూరు - ఫోన్: 6378.



'భగవాన్'లో భానుప్రియ

జగపతి బాబు పల్టీ కొట్టడంతో గిరిబాబు దిగులుపడిపోయాడు!

జగపతి పిక్చర్స్ వి. బి. రాజేంద్రప్రసాద్ అర్థబలం, అంగబలం, సంకల్పబలం వున్న నిర్మాత. తనకొడుకు జగపతిబాబు హీరోగా 'సింహస్వప్నం' చిత్రాన్ని ఏకోన్నతాశలు వ్యయంతో ఎంతో భారీగా తీశాడు. ఈ చిత్రంలో కృష్ణంరాజు, జయసుధ, గొల్లపూడి మారుతీరావు లాంటి హేమాహేమీలు వున్నారు. చక్రవర్తి మ్యూజిక్, వి. మధుసూదనరావు దర్శకత్వం వున్నా, విపరీతమైన పబ్లిసిటీ చేసినా జగపతిబాబును హీరోగా ప్రేక్షకులు ఆమోదించలేకపోయారు. ఇది తెలిసి తనకొడుకు బోసుబాబుతో 'ఇంద్రజిత్' చిత్రాన్ని తీస్తున్న గిరిబాబుకు బెంగెట్టుకుంది. పాపం, గిరిబాబు ఇటీవలే హార్ట్ ఎటాక్ నుంచి కోలుకున్నవ్యక్తి.


కొత్తగా రిజిష్టర్ చేయబడిన చిత్రాల పేర్లు

సత్యా ప్రొడక్షన్స్ "రంజిత్, నెం. 1 దొంగ", సత్యశ్రీ కంబైన్స్ "ప్రధాని", సౌజన్య ఆర్ట్ పిక్చర్స్ "మృత్యుధ్వని", సత్యా ప్రొడక్షన్స్ "కార్తీక్, గూండా నెంబర్. 1, దుర్గేశ్వరి ఫిలిమ్స్ "గ్రేట్ డాన్సర్", విజయవాడ ఫిలిమ్స్ డివిజన్ "గణపతి", భాగ్యలక్ష్మి పబ్లిసిటీస్ "అంజలి", అస్కార్ ఫిలిమ్స్ "తియని తీర్పు"

★

సులభవాయిదాలలో లభించును

KONARK T.V.



West Germany Technology

1) కలర్ టి.వి.కి రూ. 850/- ముందుగా చెల్లించండి !
2) 20" బ్లాక్ & వైట్ టి.వి.కి రూ. 240/- చెల్లించండి !
3) 14" పోర్టబుల్ టి.వి.కి రూ. 150/- ముందు చెల్లించండి !
4) రిఫ్రిజిరేటర్‌కు రూ. 410/- ముందు చెల్లించండి !

మిగిలిన మొత్తము సులభ వాయిదాలలో చెల్లించవచ్చును.

వివరములకు ఫోన్ : 7405

M/s. SOMETHING SPECIAL

Pinakini Super Market, Trunk Road, Nellore.

వివాహాది శుభకార్యములకు కంప్యూటరైజ్డ్ వీడియో కవరేజ్ చేయబడును

ఆక్రమణాల తొలగింపు

(1వ పేజీ తరువాయి)

సహజంగానే ఈ తొలగింపు పనుల్ని, ప్రతిఘటనలకు దారితీసింది. తమ అధ్వర్యంలో జరిగిన ఆక్రమణలు కాబట్టే, దీనిని టి. డి. పి. నాయకులు ప్రతిష్ఠా సమస్యగా తీసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ జె. రెడ్డి … ఆ స్థలం సందర్శించారు. ఆక్రమణదారులతో మాట్లాడి, తిరిగి రాబోయే సమయంలో నెల్లూరు డి. ఎస్. పి. శ్రీ వేణుగోపాలరావు వీరి ఎదుటే తొందరపడి దురుసుగా మాట్లాడటం వల్ల, ఇద్దరూ అక్కడికే పోలీసులను తెప్పించుకుని ఏ క్షణా పెరకడానికిసిద్ధపడి వుండవచ్చు, … కాంగ్రెస్ వారికి పూనుకున్నారు. పాపం డి. ఎస్. పి. తన తొందరపాటుకు తత్తరపడి, సంజీవరెడ్డి గారు తనను కడిగిపారేసినా సహించి ప్రశ్నకు తప్పుకున్నప్పటికీ, పరిస్థితి చేయి దాటిపోయింది. ఆ సమయానికి … వుండి వుండే కాంగ్రెస్ వారలు అంత తీవ్రమైన ప్రతిఘటనకు పూనుకునేవారే కాదన్నది వాస్తవం.

అయితే ఏ రాజకీయ పార్టీ అయినా, ఇటువంటి ఆక్రమణలను ప్రోత్సహించడం సమంజసమా అన్న విషయం ఆత్మపరిశీలన చేసుకోవాలి! వేదాయపాళెం వంటి దర్గామిట్ట విస్తరణ ప్రాంతాలలో రాజకీయపార్టీల పుణ్యమాఅని పలు … ఎకరాల ప్రభుత్వ భూమి దురాక్రమణకు గురైంది. మార్క్సిస్టుపార్టీ పేరుచెప్పుకొని, ఎర్ర జెండాలు పట్టుకొని, కొందరు నాయకులు తయారై రౌడీయిజంతో లక్షలకు లక్షలు సంపాదించారు.

… రోడ్లు ప్రక్కనుంచేరారు. ప్రభుత్వభూమిని ఆక్రమించడం, … ఇళ్లవేసినట్లు నటించడం, పదివేలు, పదిహేనువేలరేట్లతో అమ్మిపారేయడం కొందరికి వృత్తిఅయిపోయింది. ఎప్పుడో స్థలంసంపాదించుకొని ఇప్పుడు కట్టుకునే స్తోమతలేక ఖాళీగా పెట్టుకున్న సన్నకారు … ఈ భూబకాసురుల దురాక్రమణలకు బలైపోయారు. తమ స్వంత స్థలం ఖాళీచేయించుకోవడానికి పార్టీనాయకులవద్దకే … వేలకువేలు ముడుపులు చెల్లించిన అమాయకులు ఎందరున్నారో లెక్కలేదు. దాదాపు పదేళ్ల నుంచి కొందరు సి.పి.ఎం. కార్యకర్తలకు, ఒకరిద్దరు న్యాయవాదులకు, సర్వేయర్లు, ఇతర రెవిన్యూఉద్యోగులకు ఇదొక వృత్తిగా వ్యాపారంగా మారిపోయింది. జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతిసుదాన్, ఇటువంటి భూబకాసురుల పేర్ల తనకు రహస్యంగా చెప్పమని కోరారు; అందుకు రహస్యమేమీ అవసరంలేదు. 4వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లోని ఏకానిస్టేబుల్‌ను పిల్చి అడిగినా, అక్కడి ఫిర్యాదు పత్రాలు ఒకసారి పరిశీలించినా మొత్తం కథ బయటపడిపోతుంది.

ఆక్రమణల దుర్మార్గం … అధికారుల తప్పిదంకూడావుంది. ఎప్పుడో … ఆక్రమణల తొలగింపుపేర హడావుడిచేయడం, ఆ తర్వాత దానిసంగతి మర్చిపోవడం అధికార్లకు అలవాటు. ఫలితంగా పీకేసిన ఇళ్ళే తిరిగి వెలుస్తున్నాయి. రెవెన్యూ అధికారులు ఆక్రమణలకుపోను మిగిలిన స్థలాలు ఇంకెక్కడ వున్నాయో గుర్తించి, వాటి పరిరక్షణకు ఉద్యోగులను నియమించి, ఈ ఆక్రమణలే జరగకుండా చూడడం అవసరం! చేతులు కాలినతర్వాత ఆకులుపట్టుకోవడంకంటే, కాలకుండా చూసుకోవడం ఉత్తమంకాదా?

… గత రెండు నెలల కాలంలో వేదాయపాళెం రైల్వే క్వార్టర్సుకు చుట్టుప్రక్కల గుంటలు, చెరువులు, ఇతర ఖాళీస్థలాలను ఒక రాజకీయ పార్టీ కార్యకర్తలు ఆక్రమించి, ఐదారువేల రేటుతో అమ్మకం జరిపారు. … ఖాళీచేయించిన స్థలాలలోనూ తిరిగి గుడిసెలు వెలిశాయి.

ఈ ఆక్రమణల తొలగింపువిషయంలో కొందరు రాజకీయవాదులు అధికారులను అనవసరంగా నిందిస్తున్నారు; ఇది … విషయం. ఆక్రమణలు తొలగించినచోట కలెక్టరుగారో, మరొకరో తమ ఇళ్ళేమీ కట్టుకోరు; ఈ స్థలంలో … నారసింహారెడ్డిగారి స్కూలు నిర్మిస్తారని ఒక ఆంగ్లదినపత్రిక విలేఖరి అభిప్రాయపడ్డారుకాని, అది వాస్తవమని మేమనుకోము. అసలే … బరితెగింపుగా తయారైన దురాక్రమణదారులకు కనీసం ఈ మాత్రం అడ్డుకట్ట అయినా పడకుంటే, టౌన్లో ఖాళీస్థలాల యజమానులు రౌడీమూకల దయాదాక్షిణ్యాలపై ఆధారపడక తప్పనిపరిస్థితి ఏర్పడుతుంది. రాజకీయవాదులు స్వార్థంతో ఏ రీతిన ప్రవర్తించినా - పౌరులు, పౌరసంఘాలైనా అధికార్లకు నైతికమద్దతు అందించడం అవసరం! ★

జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి … పైగా ఈ ఐదు గ్రామాలు … మండలంలో చేరినందువల్ల పార్టీల … మరీ తల్లక్రిందులైపోయి వుంటాయి.

జగదేవిపేటలో ఎలుకల నిర్మూలన

ఇందుకూరుపేట మండలంలోని జగదేవిపేట గ్రామంలో జరిగిన ఎలుకల నిర్మూలన కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ శ్రీ వి. వరప్రసాదునాయుడు ఆధ్వర్యంలో జరిగింది. వ్యవసాయ … శ్రీ ఆంజనేయులునాయుడు, వ్యవసాయాధికారి శ్రీ వి. నాగరాజు పర్యవేక్షణలో 3840 ఎకరాలలో … పెట్టి 90% ఎలుకలను నిర్మూలించ గలిగామని గ్రామసర్పంచ్ శ్రీ వి. వరప్రసాదునాయుడుగారు తెలియజేస్తున్నారు.

టీచర్లకు గృహవసతి కల్పించాలి

గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గృహవసతి ఏర్పరచాలని రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్యజిల్లాశాఖ కార్యదర్శి శ్రీ వైకుంఠరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో టీచర్లకు ఇళ్లు బాడుగకు దొరకక ఇబ్బందులుపడుతున్నారని, అందువల్లటౌన్లలోనే ఉపాధ్యాయులు నివాసంచేయవలసివస్తోందని అన్నారు. ఇందువల్ల గ్రామస్థులు అధికార్లకు ఫిర్యాదులు కూడా చేస్తున్నారని, కనుక గ్రామాలలో పనిచేసే టీచర్లకు గృహవసతి కల్పించే ఏర్పాట్లు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు.

ఇంజనీరులేక ఇబ్బందులు

అల్లూరుమండల విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీరు లేకపోవడంతో విద్యుత్ వినియోగదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసివస్తోంది. అల్లూరు మండలంలోని 18 గ్రామాలకు ఈ విద్యుత్ సబ్‌స్టేషన్‌ద్వారా విద్యుత్ సరఫరా అవుతున్నది. ఈ సబ్‌స్టేషన్‌లో పనిచేసే అసిస్టెంట్ ఇంజనీరును మూడు మాసాల క్రితం విడవలూరు సబ్‌స్టేషన్‌కు మార్చడం జరిగింది. అల్లూరు సబ్‌స్టేషన్‌కు కొత్త ఎ. ఇ. ను నియమించకుండా వీరినే ఇన్‌ఛార్జిగా నియమించడం జరిగింది. అందువల్ల ఎ. ఇ. గారు వారానికి ఒక్కరోజుమాత్రమే అల్లూరుకు వచ్చిపోతారు. ఎ. ఇ. గారు వారంలో ఎక్కువ రోజులు అల్లూరులోలేకపోవడంవల్ల ఏపనీ జరగక వినియోగదారులు … పడుతున్నారు. స్వల్పమైన రిపేర్లుకూడా చేసే వారులేకపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగావుంది. జిల్లా విద్యుత్‌శాఖాధికారులు అల్లూరుకు అసిస్టెంటు ఇంజనీరును నియమించి పరిస్థితి చక్కదిద్దాలి.

పొట్టేపాళెం శివాలయం

నెల్లూరు మండలం పొట్టేపాళెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో 6 తేది మహాశివరాత్రి సందర్భంగా వైభవంగా ఉత్సవాలు జరుగుతాయి. ఈ దేవాలయానికి కల్లూరుపల్లి వాసి శ్రీ కొండ్లపూడి ముద్దుకృష్ణారెడ్డి భార్య శేషమ్మ వెండి … చేయించి విరాళంగా ఇచ్చిందట.

వెంకటగిరి మరణం

వెంకటగిరి - వెంకటేశ్వర ప్రింటింగ్ ప్రెస్ యజమాని, సౌమ్యుడు, విశ్వాసపాత్రుడు శ్రీ కోనా శంకరదాస్ 18 తేది కాలధర్మం చెందారు. ఆయన కొంతకాలం … పని చేశారు. ఆయనకు ముగ్గురు కుమారులున్నారు.

శంకరదాస్ కుటుంబానికి మా సానుభూతి. ★



ఉత్తర క్రియలు

మా తల్లి **నార్ల నరసమ్మగారు**

'89 ఫిబ్రవరి 20 తేది రాత్రి 11-30 గంటకు స్వర్గస్తురాలైనారు.

వారి కర్మక్రతువులు

8-3-89 తేది బుధవారం నెల్లూరు, బాలాజీనగర్ పులింనగర్ లోని మా ఇంటినందు జరుగును.

కావున బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుమారులు : నార్ల నాగేశ్వరరావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, బాలయ్య

కోడళ్ళు : నార్ల కోటేశ్వరమ్మ, కామాక్షమ్మ, యశోదమ్మ, ఆదెమ్మ, రాఘవమ్మ

కుమార్తెలు : నారిశెట్టి నాగమ్మ, తోట చెంచమ్మ. అల్లుళ్లు : లక్ష్మయ్య, తోట రాఘయ్య

మనవళ్ళు : నార్ల రమణయ్య, శేషు, నాగరాజు, సుబ్రహ్మణ్యం, ప్రకాష్, నాగయ్య, సురేంద్ర, మల్లికార్జున, సుబ్బారావు, గాంధి, రాంబాబు, కాయికుమార్, నాగేశ్వరరావు, వెంకటారావు, రమేష్‌బాబు, టి. మల్లికార్జున.

మనవరాళ్ళు: నార్ల వరలక్ష్మి, నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుబ్బలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతి, పద్మావతి, శ్యామల, వెంకట శేషమ్మ, నాగమణి, సుజాత, అనూరాధ, శ్రీలత, టి. సులోచన. టి. స్వర్ణ, టి. భవాని.

ముదిమనవళ్ళు : శ్రీకాంత్, సుమణ, చైతన్య, వంశి.

ముదిమనవరాళ్ళు : సుచరిత, స్వప్న.

కథలో పస లేకపోయినా కథనంతో ఆకర్షింపజేసే

సింహస్వప్నం

చిత్రసీమలో స్థిరపడిపోవాలని హీరోల, గాయకుల, నిర్మాతల కుమారులు, దర్శకుల పుత్రులు హీరోలుగా వస్తున్న రోజులివి. ఈ కోవలోనే ఇప్పుడు జగపతి ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత, నిర్మాత, దర్శకుడు అయిన వి. బి. రాజేంద్రప్రసాద్ కుమారుడు జగపతిబాబు "సింహస్వప్నం" చిత్రం ద్వారా మరో యువహీరోగా వెండితెరకు పరిచయమయ్యారు. తన పర్యవేక్షణలోనే ఈ చిత్రాన్ని వి. బి. రాజేంద్రప్రసాద్ నిర్మించారు. తొలిప్రయత్నంలోనే తన కుమారుడు ప్రాభవం ఆర్జించాలన్న ధ్యేయంతో ఈ చిత్రాన్ని భారీ ఖర్చుతో విశిష్టాత్మకంగా రూపొందించాలని గట్టి ప్రయత్నం చేశారు రాజేంద్రప్రసాద్. ఎత్తుకుంటూనే జగపతిబాబుతో ద్విపాత్రాభినయం చేయించారు. కొంతమంది యువ హీరోలను తెలుగు సినీ ప్రేక్షకులకు పరిచయం చేసిన వి. మధుసూదనరావును దర్శకుడిగా నియమించారు.

ప్రేక్షకుల దృష్టిలాగా ఆనేటట్టు జగపతిబాబును విభిన్నమైన రెండుపాత్రల్లోనూ దర్శకుడు తీర్చిదిద్దారు. కొత్త హీరోకు గణనీయమైన ఇమేజ్ ఏర్పడేందుకు మిగతా సాంకేతిక నిపుణులుగూడా కలిసికట్టుగా చేసినకృషి కనిపిస్తుంది. ముఖ్యంగా ఫోటోగ్రాఫర్ ఎ. ప్రసాద్ బాబు రెండుపాత్రల పోషణలో జగపతిబాబును ఆకర్షణీయంగా రూపొందారు. రెండుపాత్రలు ఒకేషాట్‌లో కనిపించినప్పుడు ఫోటోగ్రాఫర్ చూపిననేర్పు గమనార్హం. అంతేకాకుండా జగపతిబాబు హీరోయిన్లతో ఆత్రేయ వ్రాసిన యుగళగీతాలు పాడుతున్న సన్నివేశాల్లో, పచ్చని ప్రకృతితో బొమ్మలకొలువు తీర్చినట్టుగావున్న కొండరాలుల్లోని ప్రకృతిదృశ్యాలను నేపథ్యంలో రమ్యంగా అలంకరించారు. రచయిత డి. ప్రభాకర్ మంచి మాటలు వ్రాశారు.

అన్నీ బాగున్నంది వసూలుగారంలో [illegible] జగపతిబాబుకు మంచి విగ్రహపుష్టి ఉంది. మంచి నటుడుగా ఎదిగిపోవడానికన్న అనర్హత కనిపిస్తున్నది. అందుకు తగ్గ పట్టుదల, కృషి ఉండాలి. కొత్తదనమేది కనిపించకుండా ప్రథమ ప్రయత్నంలోనే రెండు విభిన్నమైన పాత్రలను సమర్థవంతంగా నటించగలిగారు. ఈనాటి యువ హీరోల్లాగానే డాన్సుల్లోనూ, ఫైటింగుల్లోనూ, డ్యాన్సుల్లోనూ బాగా తర్ఫీదు పొంది నట్టుంది. పిలిచి మంచిసీన్లు మర్యాదగా లాగిపారేశారు. వీటన్నిటివెనుక తనకుమారుని భవిష్యత్తును ఉజ్జ్వలంగా నిర్మించాలన్న తండ్రి తపన చిత్రం అద్యంతమూ కనిపిస్తుంది.

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

సూర్యుని కాంతిసోకి చంద్రుడు ప్రకాశించినట్టు, ఒక మునుపటిహీరోను అరువేసి కొత్త యువహీరోలను రాణింపచేయాలను కుంటున్నారు. ఈ చిత్రంలో కృష్ణంరాజును ఒక ముఖ్యమైన పాత్రలో పొందు పరిచారు. ఇందులో ఇతను మూడు అవతారాలెత్తుతారు. స్వతహాగా ఇతను బలరాం అనే లారీడ్రైవరు. రఘుపతి (రంగనాథ్), రంగపతి (ప్రసాద్) అనే విలన్లు బలరాం తమ్ముణ్ణి హత్యచేస్తారు. ఆ హత్య బలరాం మీదికి నెట్టుతారు. బలరాంకు శిక్షపడుతుంది. హంతకులు శిక్షంప్పించుకోవటం బలరాం సహించడు. జైలునుంచి తప్పించుకొని హంతకులను హతమార్చేందుకు "సింహస్వప్నం" అనే వ్యక్తిగా మారుతాడు. ఇది అతని రెండవ అవతారం. దుష్టులపాలిటి సింహస్వప్నంగా వుంటూ కృష్టార్జున పేరుతో సంఘంలో పెద్దమనిషిగా చలామణి అవుతుంటాడు. ఇది అతని మూడవ అవతారం. ఈమూడు రూపాలలోనూ కృష్ణంరాజు విజృంభించాడు. ఈ రూపాలుదుట్టూ అల్లిన సన్నివేశాలు కృష్ణంరాజు ఇమేజ్‌ను బాగా పెంచాయి.

బలరాంకు జైలుశిక్షపడ్డతర్వాత అతని భార్య అన్నపూర్ణ (జయసుధ) రాజేష్, హరీష్ అనే కవలపిల్లలను (జగపతిబాబు) కంటుంది. హరీష్‌ను పిల్లలులేని ఒక వ్యక్తికి ఇస్తుంది. కవలలు వేరువేరుగా పెరుగుతారు. హీరోలు, విలన్ల మధ్య పోరాటాలు జరుగుతాయి. సెంటిమెంట్ల సన్నివేశాలు చోటుచేసుకుంటాయి. చివరన విలన్లు చావటం, ఈ సన్నివేశాలను దర్శకుడు పట్టుసడలకుండా నడిపాడు.

మూడు అవతారాలతో కృష్ణంరాజు, రెండు రూపాలతో జగపతిబాబు చిత్రం దాలాభాగం ఆక్రమించుకున్నారు. మిగతా పాత్రలకుగాని, పాత్రధారులకుగాని ఏమంత ప్రాధాన్యతలేదు.

"నేరానికి శిక్షపడి, న్యాయానికి రక్షణ కలిగినప్పుడు ప్రజలు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరు". అన్న నీతి సూత్రంపైం కథ నడుస్తుంది. ఈ నీతి సూత్రం ఇద్దరు హీరోలు, ఇద్దరువిలన్లతో పగ, ప్రతీకారాలమీద సాగటంతో ఇది ఒక మామూలు పారకథ అయింది. కథనంలో కొంత కొత్తదనం కనుపరచటంతో విసుగనిపించదు. అన్ని అంశాలమీద శ్రద్ధ తీసుకున్నట్టే రాజేంద్రప్రసాద్ మంచికథ కోసం శ్రద్ధవహించటం అవసరం. ★

టౌన్ బస్సులు

(4వ పేజీ తరువాయి)

పడేదాక ఆటుంచండి. ఆ దుమ్ము, రాత్రి పూట పురుగులు డ్రైవరు కళ్ళలో పడితే జరిగే ప్రమాదాన్ని వూహించడానికే భయమేస్తున్నది!

బస్సుల కండిషన్ ఇంత అధ్వాన్నంగా వుంటున్నా, వాటిస్పీడు, వాటి విన్యాసాలు మాత్రం యధాతథంగానే వుంది. ఏదైనా ఎత్తు ప్రదేశంలో నిలబడి, ట్రంకురోడ్డులో పడగత్తే టౌన్ బస్సు చూస్తే, [illegible] కాంక్షిస్తుంటూ, రీదిను కుంటూ పోతున్న [illegible] కన్పిస్తున్నాయి. వట్టిస్పీడైతే పర్వాలేదు. ఒకర్ని ఒకరు మించిపోవాలనే తాపత్రయంలో డ్రైవర్లు తమ బస్సులను బొమ్మలకింద దులపనగా రోడ్డుపై విన్యాసాలు చేయిస్తున్నారు. [illegible] దగ్గరే చూడండి. మద్రాసుకు వెళ్ళే రోడ్డుపై అడ్డదిడ్డంగా బస్సులునిలబెట్టి అరుస్తూ వుంటారు వారు. పక్కగావుండే రోడ్లలోకూడా ఓవర్‌టేక్ చేయడానికి పేరుపోయున్నారు. అనసంఖ్య తగ్గిందగాపికి ప్రోత్సహిస్తున్న వార్త పత్రికలవలె కన్పిస్తున్నాయి.

పదిటిక్కెట్ల అడుగుపోయమ్మ [illegible] రించడానికి టౌన్ బస్సు వదిలే రాపత్రయం, తమకు తెలియకుండానే నరబలులకు దారి తీస్తున్నదన్న విషయాన్ని టౌన్‌బస్సు యజమానులు విస్మరిస్తున్నారు. అపోహిష్టి సొమ్ముతో రాముడినే మెతుకుల రక్తంతో తడిసి మలినమైనవన్న వాస్తవాన్ని మర్చిపోతున్నారు. మనుషుల రక్తమాంసాలను [illegible] ముక్కముక్కలుగావలిసి, ఆ ద్రవంతో తమ బస్సులను కడిగే అటవికులుగా తయారౌతున్నారు బస్సు యజమానులు.

ఏ ఆర్. టి. ఓ. నో లేక పోలీస్ అధికారులో గట్టిగా పట్టుబడితే బస్సులు బాగు పడతాయనుకోవడం భ్రమ. విధులంటే ముఖ్యంగా ఏర్పెచ్చో పత్రికలు, పలుకుబడులు, ప్రలోభాలకులొంగి పనిచేయర్సిన పరిస్థితులలో అధికారులు ఏమీచేయలేరు; దేనినీ సంస్కరించలేరు. టౌన్‌బస్సుల ప్రయాణీకులు పౌరులు, పౌరసంఘాలే పూనుకోవలసిన సమయమాసన్నమైంది. టౌన్‌లో ప్రయాణీకుల సంఘాలేర్పడి, తమకేర్పడుతున్న ముప్పులెప్పే బస్సులను బహిష్కరించకపోతే, యజమానులపై వత్తిడి తెస్తేతప్ప పరిస్థితి మారదు

NO ENTRANCE EXAM.

NO DONATION

ఇంజనీర్స్ చదలవాడ

AMIE

కోచింగ్

దెక్కమిట్ట, నెల్లూరు-3.

కావలి సబ్ కోర్టు

E. P. No. 31/88

O. S. No. 55/83

ఆంధ్రాబ్యాంకు, కావలి -డి. హో.

Vs.

మామిడ్లపల్లి బ్రహ్మయ్య జె.డి.ఆర్.

యాలం ప్రకటన

ఈ నంబరున షెడ్యూలు దాఖలాస్తిని, పై కోర్టులో 18-3-89 తేది ఉ॥ 10-30 గం॥ లగాయతు బహిరంగముగా వేలం వేయబడును. పాడుకొనదలచినవారు పాడు కొనవచ్చును.

షెడ్యూలు : నెల్లూరు డి॥ [illegible] తాలూకా, [illegible] సబ్ డి॥ లో చేరిన పార్లపల్లి గ్రామంలోని 1వ ప్రతివాదికి హక్కు-అనుభవంగల డి. నం. 198 యం 14.78 లేక 5.912 హెక్టారు హద్దులు :

తూ) చల్లగుండ్ల మాలకొండయ్య ప) దగ్గుమాటి కోటిరెడ్డి ఉ) బొందా [illegible] దుగ్గమ్మ ద) దగ్గుమాటి కోటిరెడ్డి

డి హో. విలువ రు. 10,000/-

అమీనా విలువ రు. 12,000/-

యాలం తేది 18-3-89

-యస్.వి. సుబ్బారెడ్డి, అడ్వొకేటు, కావలి

నెల్లూరు 4వ అ॥ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 690/88

పిటీషనరు [illegible] -వాది

ఎవరు

[illegible] -ప్రతివాది

నోటీసు

పై దావా 10-3-89 తేది నాటికి ప్రతివాది యొక్క నోటీసు నిమిత్తము వాయిదా వేయబడినది యున్నది. కనుక 10-3-89 తేది ఉ॥ 10 గంటకు పైకోర్టు నందు మీ ప్రతివాది అయినా సహా తనవద్ద తెలపుకోవలయును. లేనియెడల పరోక్షముగ తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

-పిటీషను నాగేశ్వరరావు వాది తరపు వకీలు

In the Court of the Principal District Munsiif Adoni

O. S. No. 430/88

Between:

Syndicate Bank, Adoni Represented by its Manager -Plaintiff

Vs.

Vadde Uligappa & another -Defendants

To

Sri Vadde Uligappa
S/o. Thimmappa, Hindu,
Major, Stone Cutter,
Resident of Dibbanakallu Village, Adoni Taluk.

Please take notice that the above matter is posted before the Principal Dist. Munisif, Adoni on 27-3-89 you are first Defendant in the above suit If you fail to appear on 27-3-89 at 10AM in the person or by Advocate before this court the matter will be set Exparte and Decree will be passed.

-K. Viswanatha Reddy
Advocate for Plaintiff

In the Court of Pri. Subordinate Judge of Chittoor

S. C. No. 181/88

Between

Munemma -Plaintiff

And

S. Ramachandra Reddy -Defendant

The above case is posted to 20-3-89 for defendant's appearance. If you fail to appear on that day by 10-30 A. M. before the above said court you will be set exparte and an exparte-decree will be passed against you.

-V. Rajagopal
Advocate for Plaintiff

వ్యవసాయమునకు తోటలకు, ఇళ్ళ స్థలములకు

సుగుణా

మోటార్లు పంపుసెట్లు ఉపయోగించండి

M/s. మూర్తి ఇంజనీరింగ్ కం. సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు-1

Phones: 5169, Res: 5162

అన్నిరకాల మందులు, పెట్రోల్, [illegible] సర్జికల్స్ [illegible] లభించును. విచ్చేయండి!

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ : 7691 రెసి: 4361

నెల్లూరు 1వ అ॥ డి॥ ము॥ కోర్టులో

E P. No. 14/87

O. S. No. 758/76

ఎ. పి. ఎస్. ఇ. బోర్డు -డి.హో.

Vs.

1 మండపాటి వెంకట్రామిరెడ్డి -జెడిఆర్

ఓ॥ మీ ఖాతీగాను మీ మీద అరెస్టుకు కోర్టు దరఖాస్తు దాఖలు చేసినందున, మీరు అరెస్టు నోటీసును, 16-3-89 తేదీ వాయిదా వేశారు. ఆక్షేపణవున్న ఎడల పై తేది 10 గంటకు హాజరై తెల్పుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

-పి. వి. రమణారెడ్డి, డి. హో. అడ్వకేటు

సత్యవేడు డి॥ ము॥ కోర్టులో

O. S. No. 331/87

నాగార్జున గ్రామీణబ్యాంకు అవసర్లపాడు శాఖ -వాది

మరియు

1) ఉప్పలాల చినగోరయ్య
2) ఊనవూరి నాగేశ్వరరావు
3) కొండా విమ్మనయిలు -ప్రతివాదులు

పైదావా 3వ ప్రతివాదియొక్క హాజరు నిమిత్తము 28-4-1989 తేదికి వాయిదా అయివున్నది. ఆరోజు ఉదయం 10-30 గంటలకు 3వ ప్రతివాది స్వయముగా గాని ప్లీడరు ద్వారాగాని పైకోర్టునందు హాజరు కావలయును లేనియెడల వాదివరోక్షముగా తీర్మానించబడును. కావున తెలియ జేయడమైనది.

-విహెచ్. కృష్ణప్రసాద్ వాదితరపు అడ్వొకేట్

నెల్లూరు 4వ అ॥డి॥ము॥ కోర్టులో

E. P. 211/88

O. S. 417/87

జె. వెంగయ్య -డి హో

Vs.

1) బి. కృష్ణారెడ్డి మరియు వగైరాలు జె డిఆ

- యాలం ప్రకటన -

ఈ క్రింద కనపరచిన షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో 3-4-89 తేదిన ఉదయం 10-30 గం॥ మొదలు సా॥ 5 గం॥ వరకు బహిరంగముగా యాలం వేయబడును. పాడదలచినవారు వచ్చిపాడు కొనవచ్చును

షెడ్యూలు: నెల్లూరుజిల్లా నెల్లూరు సబ్ రిజిస్ట్రారు-పరిధిలోని [illegible] గ్రామము ఎస్ నం. 71/1బి, 71/1బి మొత్తం 1బి ఎకరములో ఒకటవ జె డి ఆర్ హక్కు అనుభవంలో వున్న 3.76 సెంట్ల మెట్ట పొలమునకు హద్దులు; తూ) [illegible] దు) ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు కాలనీ ప) [illegible] ఉ) తెలుగురామయ్య భూమి

డి హో విలువ రూ. 20,000/-

అమీనా విలువ రూ. 1,15,000/-

-ఏం. సూర్యప్రకాశరావు, డి హో వకీలు

కప్పలు పదివేలు...

(6వ పేజీ తరువాయి)

[illegible]

సత్యం కుమారుడికి అప్పగించలేదు.

* * *

రాజకీయాల విషయానికొస్తే-రామనారాయణరెడ్డి మంత్రిగా కంటే ఒక అధికారిగా కన్పించాడు. ఆయన పక్కన ఆ జనం లేకుంటే ఆయన మంత్రి అని చెప్పినా ఎవరూ నమ్మరు. అధనపు సంగాలొద్దని అన్నగారు ఆదేశించడంవల్ల కాబోలు ఆది, కూడ మాట్లాడాడు. పల్లెల్లో అంతే; పాత్రికేయులతోనూ అంతే!

మంత్రి కోరడు వివేకానందరెడ్డి ఎక్కడా దర్శనమివ్వకపోవడం విశేషమనుకుంటే విశేషమే; సభాస్థలన్నీ అమర్చి అతిథులురాగానే పరదాచాటుకు తప్పుకునే పెద్దింటి ఆడపడుచుల్లాగా, ఏర్పాట్లన్నీ చేసి అదృశ్యులయ్యారు వివేకానందరెడ్డి.

ఒక్క జి.వి.పి. చైర్మన్ వేగా నారసింహారెడ్డిమాత్రం బెట్టుగావున్నారు కాని. రమేష్‌రెడ్డితో సహా తెలుగు పెద్దలందరూ మంత్రి తోకపట్టుకు వేలాడారు. కాబోయిన మంత్రులు-రామకృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్ మహోదయులు సైతం ఆయన్ను వదలలేదు. ఎలా నీ గారైతే వయస్సు, అంతరంకూడా మర్చి మంత్రినిపొగిడిపారేశారు-రాపూరు, వాకాడు సభలలో! అధికారానికి దైవారాధనం ఆయనకు సహజ లక్షణం కదా! నాయకుల సంగతే ఇదైతే-మండలాధ్యక్షులాది మామూలు జనం సంగతి చెప్పాలా! ఒక్కడు పీడపోకుండా పాలుదు వేసుకున్నాడు. ★

ప్రజాభిప్రాయ సేకరణ

(2వ పేజీ తరువాయి)

త్వంలో ఎక్కువ కాలం నిలవలేరని అన్నారు. 64 శాతంమందిది ఇదే అభిప్రాయం. 1979 నాటి చరిత్రను ఎవరూ మర్చిపోలేదు.

జనతాదళ్, నేషనల్ ఫ్రంటులు అంటే ఏమిటో తెలియని ప్రజలు అధిక సంఖ్యాకులుగావడం ఆ నాయకులకు దిగులు కలిగించే అంశం. 76 శాతం మంది మాకు నేషనల్ ఫ్రంట్ అంటే ఏమిటో తెలియదు పొమ్మంటే, 49 శాతంమంది జనతాదళ్ అంటే ఏమిటని ప్రశ్నించారు.

తమిళనాడు ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి, రాజీవ్‌గాంధీ వ్యక్తిగత ఓటమి అనడాన్ని 65 శాతం మంది వ్యతిరేకించారు. ఇది ఖచ్చితంగా పార్టీ వైఫల్యమే నన్నది వారి అభిప్రాయం. పంజాబ్ విషయంలో ప్రభుత్వ వైఖరిని 68 శాతం మంది ప్రజలు సమర్థించారు. 87 శాతం మంది ప్రజలు, దేశ ఆర్థిక వ్యవస్థ ఖచ్చితంగా మెరుగుపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఫలితాలన్నింటినీ పరిశీలించినవారికి, వెంటనే ఎదురయ్యే ప్రశ్న ఒకటే ఒకటి. కాంగ్రెస్‌పార్టీ, రాజీవ్‌గాంధీ ఓడిపోవడమే తటస్థిస్తే దేశం అస్థిరతపాలౌతుందా అన్నదే అందర్నీ వేధించే ప్రశ్న. 'ఇండియా టుడే'కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేసింది. దేశ ప్రజలలో కాంగ్రెస్ పట్ల అభిమానంలేదు; ప్రతిపక్షాల పట్ల విశ్వాసమూలేదు. కాంగ్రెస్‌పార్టీని ప్రధానంగా కృంగదీస్తున్న సమస్య అసమ్మతివాదం! రాష్ట్రాలలో ఆ పార్టీ నాయకులు విచ్చలవిడిగా తయారౌతున్నారు. ఏ నాయకుడిని ఆదరించినా అసమ్మతి తప్పడం లేదు. అన్నివర్గాలను కలుపుకుని పోగల సమర్థ నాయకత్వం కాంగ్రెస్‌లో లోపించింది; కేంద్ర నాయకత్వమూ బలహీనపడింది. ఈ పరిస్థితులలో రాజీవ్‌గాంధి 1990 ఎన్నికలలో ఎట్లా పార్టీని గట్టెక్కిస్తాడన్నది ప్రశ్న?

బి జె పి, సి పి ఎం పార్టీలు లేకుండే ప్రతిపక్షాల ఐక్యత ఫలించదన్న వాస్తవం విదారకరమైనది. విరవారం, అధికారాలు మారిపోయే ఈ రెండు పార్టీలకు అంత ప్రాధాన్యత లభిస్తే దేశానికి అరిష్టం దాపురిస్తుంది. కాంగ్రెస్ బలహీనపడి, జనతాదళ్ వంటి ప్రతిపక్షాలూ ప్రజలలోకి రాలేకపోవడంతో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌వంటి రాష్ట్రాలలో బి జె పి దావ్రానల నీడనలె వ్యాపిస్తున్నది. ఇంకొక ప్రక్క పథకం ప్రకారం సిద్ధాంతాలు, విధానాలు వివరి తెలుగుదేశం వంటి ప్రాంతీయపార్టీల కొంగు పట్టుకొని సి పి ఎం దేశవ్యాప్తంగా పదవులు సంపాదిస్తున్నది.

మొత్తంమీద ఇండియా టుడే జరిపిన ఒపీనియన్ పోల్ అన్ని పార్టీలవారికీ అంతో ఇంతో కలిగించే ఫలితాలను వెల్లడించింది. తమ రాజకీయ వ్యూహరచనకు దీనిని ఎవరెవరు ఎట్లెట్లా ఉపయోగించుకుంటారో వేచిచూడాల్సిందే! ★

జనవాణి

(3వ పేజీ తరువాయి)

లేదు. కనీసం గ్రంథాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు రెండు నెలనుంచి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెల్లూరు జిల్లా గ్రంథాలయసంస్థకు ఏర్పడింది. ప్రభుత్వం ఇకనైనా గ్రంథాలయ సిబ్బందికి జీతాల గ్రాంటును విడుదలచేసి జీతాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

నెల్లూరు — ఒక ఉద్యోగి. ★

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 75-00
ఆరు నెలలకు	,, 40-00

విడిప్రతి రూ. 1-50



•• సంస్మరణ

మా కుటుంబ శ్రేయస్సు కొరకు
అహర్నిశం కృషిచేసి మమ్మింతవారిని చేసిన
దైవసమానుడు

నెలబల్లి సుందరరామరెడ్డిగారు

(N. S. Reddy-Gudur)

స్వర్గస్థులై 6-3-89 తేదికి రెండు సంవత్సరాలు గడిచింది.
ద్వితీయ వర్ధంతి సందర్భంలో వారి ఆత్మకు
చిరశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ-
ఆ మహానుభావుడికి మా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఎల్లసిరి కృష్ణారెడ్డి కుటుంబం

ఎల్లసిరి గోపాల్‌రెడ్డి-అల్లుడు
,, స్వాతి-మనుమరాలు

ఎల్లసిరి రాజేశ్వరి-కూతురు
,, రాజీవ్-మనుమడు

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001